




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 3, ఆగస్టు, 2025




పారిశుద్ధ్యం పడక..

కనపడని ఫాకింగ్....!!

# గ్రామాలలో విజృంభిస్తున్న దోమలు

అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట మండల వ్యాప్తంగా దోమలు విజృంభిస్తు న్నాయి. సాయంత్రమైతే చాలు ప్రజలు తలుపులు, కిటికీలు తెరవాలంటేనే భయపడుతున్నారు. ఆరుబయట సైతం ఉండలేని పరిస్థితి నెలకొంది. వీధుల్లో డ్రైనేజీలను రోజుల తరబడి శుభ్రపరచకపోవడం, మురికి నీటిపై దోమలు వేగంగా వృద్ధి చెందుతుండటంతో  మండలంలో ప్రజలు టైఫాయిడ్ మలేరియా జ్వరాలతో బారినపడతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టవలసిన  అధికా రులు చోద్యం చూస్తున్నారు. దోమల నియంత్రణ చర్యలు తీసుకోకుండా  ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అశ్వారావుపేట  మున్సిపాలిటీ ఐతే  మరి అధ్వాన్నంగా తయారైంది. రోడ్డు విస్తరణ భాగంగా మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఇరువైపులా నీళ్లు నిలవ ఉండటంతో  దోమలు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

2లో




# మినీ స్టేడియం శంకుస్థాపనకు ఏడాది..

2లో

- ప్రారంభం కాని నిర్మాణ పనులు
- రూ.2.60 కోట్ల ప్రాజెక్టు కేవలం ప్రచారానికి పరిమితమైందన్న విమర్శలు
- కొత్తగా వచ్చాం... సమాచారం లేదు అంటూ చేతులెత్తేస్తున్న అధికారులు
- ప్రజల అసంతృప్తికి కారణమైన పనుల ఆలస్యం

అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మండల కేంద్రంలోని జంగారెడ్డిగూడెం రోడ్డులోని నీటిపారుదల శాఖ కార్యాలయ ప్రాంగణంలో రూ.2.60 కోట్ల వ్యయంతో నిర్మించాల్సిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణం శంకుస్థాపన దశకే పరిమితమైంది. గతేడాది ఆగస్టు 29న ఘనంగా నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో లోక్‌సభ సభ్యుడు, శాసన సభ్యుడు పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు..

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్  కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్  జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్  జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. 2వ పేజీలో...



# బసవతారకంలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందించండి

### నామాకు టియుడబ్ల్యూజె (ఐజెయు) వినతి

ఖమ్మం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) : బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో జర్నలిస్టుల హెల్త్ కార్డు చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు జర్నలిస్టులకు వీలైనంత మేర ఉచిత వైద్యం అందెలా చూడాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో మాజీ ఎంపి బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ట్రస్టీ నామా నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో క్యాన్సర్ సంబంధిత వ్యాధుల బారీన జర్నలిస్టు కుటుంబాలు పడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు భరించడం ఇబ్బందికరంగా మారిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. 2వ పేజీలో...



# ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలి

- ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు
- పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం
- కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టిఐ కమీషనర్

ఖమ్మం, బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) : ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. 2వ పేజీలో...

# గ్రామాలలో విజృంభిస్తున్న దోమలు

మొదటి పేజీ తరువాయి



వర్షాకాలం ప్రారంభమై సుమారు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఫాగింగ్ చేపట్టలేదు. వర్షాకాలం ప్రారంభమైందంటే గ్రామ పంచాయతీలు దోమల నివారణ చర్యలు చేపడుతుండేవారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ ఏర్పడక ముందు మండల కేంద్రంలో అధికారులు, పాలకులు పారిశుధ్య పనులు చేపట్టేవారు. పారిశుధ్య కార్మికులతో కలిసి కూడళ్లు, టైర్ల కొట్లు, డ్రైనేజీల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టేవారు. కొబ్బరి బొండాల్లోనూ నీరు నిలువ ఉండకుండా వాటిని జనావాసాల నుంచి దూరంగా తరలించేవారు. ఇళ్లు, పరిసరాలతోపాటు నిర్మాణంలోని నీటి ట్యాంకులు, వ్యర్థాలు, పాత సామగ్రిని తనిఖీచేసేవారు. నీటి నిల్వలు తొలగించి, దోమల మందు పిచికారీ చేసేవారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో నీటి నిల్వలు పెరిగి దోమలు పెరిగిపోయాయి. వినియోగంలో లేని భవనాలు, నిర్మాణంలో ఉన్న కట్టడాల వద్ద దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అశ్వారావుపేట మున్సిపాలిటీ నందు మరియు గ్రామపంచాయతీల పరిధిలో ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటి సేవలు వినియోగించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా ఎప్పటికప్పుడు దోమల నివారణ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు చెప్పడం కొసమెరుపు. ప్రజలు తాగే రక్షిత మంచినీటి ట్యాంకుల్లోనూ క్లోరినేషన్ చేసిన దాఖలాలు కానరావడం లేదు. నిలువ నీరు ఉన్నచోట లార్వా వృద్ధి చెందే అవకాశాలుంటాయి. క్లోరినేషన్ చేయడం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉంటాయి. అలాగే వీధుల్లోని నాలాల్లో సైతం బ్లీచింగ్ చేసిన పాపాన పోవడం లేదు. నీరు నిలువ ఉండే చోట్ల బ్లీచింగ్ చేస్తే ఆదిలోనే లార్వా అంతమై దోమల బెడద తగ్గుతుంది. ఆ చర్యలు గ్రామ పంచాయతీలలో మున్సిపాలిటీలో చేపట్టడం లేదు.పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. దోమకాటు వల్ల మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు అధికంగా నమోదు అవుతున్నాయి, ముఖ్యంగా పగలు కుట్టే దోమల పట్ల జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది. వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఆస్పత్రులలో జ్వరపీడి తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతానికి వైరల్, టైఫాయిడ్ , మలేరియా జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నప్పటికీ దోమల నివారణకు తగు చర్యలు లేవు,తాగునీరు సరఫరా చేసే ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయని కారణంగా నీరు కలుషితమై అతిసార ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. అధికారుల వైఖరిపట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అధికార యంత్రాంగం స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలి

మొదటి పేజీ తరువాయి

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లాల్లో పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి కార్యాలయాన్ని పరిశీలించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి ల పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. సంతాన సాఫల్య కేంద్రాలలో జరుగుతున్న అక్రమాల గురించి ఇటీవల వార్తలు వస్తున్నాయని, సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లాలో ఎన్ని సంతాన సాఫల్య కేంద్రాలు ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, నిబంధనలు పాటిస్తున్నాయా వంటి సమాచారం ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం శంకుస్థాపనకు ఏడాది

మొదటి పేజీ తరువాయి





విద్యార్థుల బ్యాండ్ వాయిద్యాల మధ్య హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని స్పోర్ట్స్ డే వేడుకలతో స్టేడియానికి శుభారంభం చేశారు. అయితే, ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రాంగణం వెలవెలబోతూ ఉంది. ఫెన్సింగ్ లేకపోవడం, పర్యవేక్షణలేమి కారణంగా అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన కార్యక్రమం కేవలం ప్రచార ప్రయోజనాలకే పరిమితమైందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగితాల మీద మాత్రమే ప్రాజెక్టు మిగిలిపోకూడదన్న ఆశలు మసకబారిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో దీనిపై ఆందోళన పెరుగుతోంది.

### కొత్తగా వచ్చాం... సమాచారం లేదు : అధికారుల వివరణ

స్టేడియం నిర్మాణం ఎందుకు నిలిచిపోయింది? అనేదానిపై స్పష్టత కోసం మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, ఎమ్మార్వోలను సంప్రదించగా.... మేమంతా కొత్తగా బాధ్యతలు స్వీకరించాం... ఈ ప్రాజెక్టు వివరాలు పూర్తిగా తెలియవు అని వారు సమాధానమిచ్చారు. ఎవరి వద్దా స్పష్టమైన సమాచారం లేకపోవడంతో, అధికారులు ఏం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారో స్థానికులకు అర్థం కావడం లేదు. గత ఏడాది నుంచి పనులు ఆగిపోయి ఉండగా, అప్పటి అధికారులు కొత్తగా వచ్చిన అధికారులకు వివరాలు బదిలీ చేయకపోవడం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు. సమస్యలపై స్పష్టత లేకుండా వ్యవహరించడం వల్లే ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బసవతారకంలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందించండి

మొదటి పేజీ తరువాయి



వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా చూడాలని జర్నలిస్టుల హెల్త్ కార్డు చెల్లుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నామ ఈ విషయమై క్యాన్సర్ ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి జర్నలిస్టులకు బసవతారకం ఆసుపత్రి ద్వారా వీలైనంత మేర జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా వైద్య సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, యూనియన్ నేతలు వనం వెంకటేశ్వర్లు, నలజాల వెంకటరావు, సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, వివిధ పత్రికలు , చానల్స్ బ్యూరోలు, యూనియన్ నేతలు మహేందర్, సత్యనారాయణ, మోహినుద్దీన్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, నాయకులు కళ్యాణ్, ఏలూరి వేణుగోపాల్, మేడి రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలుకై ఢిల్లీలో జరిగే ధర్నాను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలి

### ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కొరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందనీ ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ అన్నారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ల పిలుపుమేరకు డిల్లీలో ఆగస్టు 5,6,7 తేదీల్లో మూడురోజుల భారీ ధర్నా ఉద్యమానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. డిల్లీలో ఆగస్టు 5న తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశాలపై చర్చించేలా పార్లమెంటులో వాయిదా తీర్మానం కోసం పోరాటం ఉంటుందని, 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నా, అదేవిధంగా ఈనెల 7న అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపాలని కోరుతూ రాష్ట్రపతికి వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి టీపీసీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రెయిన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందుకోసం ఈనెల 4నే ఉదయం హైదరాబాదులో ట్రెయిన్ ఢిల్లీకి బయలుదేరుతుందనీ కార్యక్రమాలు అయ్యాక మరలా 8న హైదరాబాదు చేరుకుంటుందని కావున భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వీరయ్య ఆదేశానుసారం పట్టణ, మండలల నాయకులు బాధ్యులుగా ఉండి డిల్లీ వెళ్లే కార్యకర్తల ఉచిత ట్రైన్లో వచ్చేవారి వివరాలు సత్వరమే పంపించాలని తెలిపారని ఖాజా గౌస్ వివరించారు. ఢిల్లీ కేంద్రంగా మూడురోజులపాటు వివిధ రూపాలలో జరిగనున్న పోరాటానికి ఇల్లందు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమవ్వాలని ఈ ధర్నాకు. రాష్ట్రంతో పాటు భద్రాద్రి, ఖమ్మం జిల్లాల నాయకులు, కార్యకర్తలందరూ అధికసంఖ్యలో తరలివచ్చి ఢిల్లీ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.

# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు..

మొదటి పేజీ తరువాయి

నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు.భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలో సమితి సింగారం గ్రామపంచాయతీలో సుమారు రూ 40లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను శనివారం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడి ప్రభుత్వమని అహర్నిశలు అభివృద్ధి, సంక్షేమం వైపే నడుస్తుందన్నారు. గత 10 సంవత్సరాల ఏలుబడిలో కొత్త రేషన్ కార్డులు ఊసే లేదని, రేషన్ కార్డ ఉన్న ప్రతి ఒక్క అర్హుడికి ఆరు కేజీల సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శమని, 200 యూనిట్ల కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ 500లకే గ్యాస్ సిలిండర్, రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇలా ఎన్నో చెప్పుకోదగ్గ పథకాలను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు , ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోమణికంఠ నగర్ ప్రాంతంలో ఉన్న చెరువులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందాడు. మృతుడు మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామానికి చెందిన కంగాల శ్రీను.(50) గా గుర్తించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ ఎమ్మెల్యే.



మణుగూరు సూర్య (మేజర్న్యూస్) – మండల పరిధిలోవిసమితి సింగారం గ్రామపంచాయతీలో రూ 4 కోట్ల వ్యాయంతో నిర్మిస్తున్నటువంటి 80 ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నాలుగు దఫాలుగా తమ ఖాతాలోకి డబ్బులు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు,మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రహదారులు మరమ్మతులు చేయండి

**టిఆర్ఎస్ నాయకులు ఆందోళన.**



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రం లోని ప్రధాన రహదారి రోడ్డు అస్తవ్యస్తంగా ఉందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని టిఆర్ఎస్ మండల నాయకులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ కోసం ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డుని తవ్వి వదిలేసిన గుత్తేదారుడు దీనివల్ల వాహనదారులు, వ్యాపారస్తులు, ప్రయాణికులు వాహనాల రాకపోకలతో గుంతలు పడి, కంకర తేలిన రోడ్డుపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారన్నారు. చాలా కాలం నుండి రోడ్డు మరమ్మతు దశలోనే ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రజా సమస్యలను గుర్తించి రోడ్డును వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, సెక్రటరీ మర్రి మల్లారెడ్డి, మండల పార్టీ సీరియల్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేస్తున్న ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలి...**

**బిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాజశేఖర్...**




భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)– బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఎస్ఎఫ్ఐ) కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో విద్యారంగ సమ స్యలను రేవంత్ రెడ్డి సర్కార్ విస్మరించిందని, బహుజన విద్యార్థి విద్యార్థుల భావితరాల భవిష్యత్తును అంధకారంలో నెట్టివేస్తుందని. తక్షణమే విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ను విడుదల చేయాలని. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని. గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. శనివారం భద్రాచలం లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి అసంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజశేఖర్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు శిలుముల అజయ్ . ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ నేపథ్యంలో భద్రాచలం, తుమ్ము గూడెం, చర్ల,వెంకటాపురం, వాజేడు, మండలాల నుండి విద్యార్థి నాయకు లను ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్గా నియమించారు. కొత్తగాఎన్నిక కాబడిన నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ బహుజన విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతకై పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బహుజన సామాజిక వర్గాల పిల్లల భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. లేనియెడల బహుజన కులాల విద్యార్థినీ విద్యార్థులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి,స్థానిక సంస్థల ఎన్నికల్లో చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అని మండల అధ్యక్ష, కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కార్మికనేత జేవీ

**సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలోనే కార్మిక సమస్యల పరిష్కారం సాధ్యం**

**ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జేవీ**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – సింగరేణిలో కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో కోర్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో మాట్లాడుతూ పెర్క్స్ పైన ఇన్కమ్ ట్యాక్స్ రద్దు, సొంతింటి పథకం, మారు పేర్లు మార్చడం, ఉద్యోగంలో ప్రమోషన్లు, మెడికల్ బోర్డును సవరించడం, రెండు సంవత్సరాలు సర్వీస్ ఉండి మెడికల్ బోర్డుకు అప్లైచేసిన ప్రతి కార్మికుడ్ని మెడికల్ ఇన్వాల్యుడేషన్ చేయడం, అండర్ గ్రౌండ్ అన్ఫిట్ అయిన కార్మికునికి సూటబుల్ జాబ్, ఏజ్ ప్రొటెక్షన్, మహిళలకు రక్షణ, ప్రమోషన్ పాలసీలు, నూతన సెక్యూరిటీ విధానం, కొత్తగా పారామెడికల్, సెక్యూరిటీ రిక్రూట్మెంట్, క్లర్కల్ రిక్రూట్మెంట్ ఇంకా అనేకరకాల విషయాలపై చర్చించడం కోసం ఈ కోర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్మిక సమస్యలు రూపుమవడం కోసం జనక్ ప్రసాద్ నేతృత్వంలోని తమ యూనియన్ అలుపెరగని పోరాటం చేస్తుందని, ఐఎన్టీయూసీ తోనే కార్మిక సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు వివరించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల ముఖ్యనాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారని తమతమ ఏరియాల్లో ఉన్న సమస్యలను సైతం మా రథసారథి జనక్ ప్రసాద్ కు వివరించినట్లు యునియన్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు త్యాగరాజన్, నరసింహారెడ్డి, సమ్మయ్య, ధర్మపురి, ఇల్లందు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్లు జేవీ, రాజా, కార్పొరేట్ పితాంబరం, మణుగూరు కృష్ణంరాజు, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

## లీగల్ ఎంపవర్మెంట్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటి సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే కోరం

**రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వ ప్రధాన ధ్యేయం**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని కామేపల్లి మండలం రైతువేదిక నందు వ్యవసాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో భూమి, విత్తనాలు, పంటబుణాలు, పంటభీమా, మార్కెటింగుకు సంబంధించిన రైతుచట్టాలపై సాగు న్యాయయాత్ర నిర్వహకులు భూమి సునిల్ అధ్యక్షతన శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర రైతుకమీషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ ఛైర్మెన్ రాంబాబులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే తమ ప్రజాప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ రాజ్యంలో రైతులందరూ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల వేళ ఇచ్చిన వాగ్దానం మేరకు భూభారతి తెచ్చామని గతంలో ఆ దుష్టపాలకుల హయాంలో ధరణితో ఎమ్మార్వో కార్యాలయాల వద్ద రైతులు పడిగాపులు కాసారని నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా రైతులు భూభారతి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. నకిలీ విత్తనాలు వలన నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించామని, నకిలీ విత్తనాలు అరికట్టడానికి ప్రజాప్రభుత్వం రైతు కమీషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. సెంట్రీయ వ్యవసాయంపై రైతులందరూ దృష్టి సారించాలని వారు పేర్కొన్నారు. రైతు చట్టాలను రైతు చుట్టాలుగా చేసేందుకు కృషిచేస్తున్న భూమి సునీల్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి ఛైర్మెన్ బానోత్ రాంబాబు, రైతు కమిషన్ సభ్యులు, మార్కెట్ కమిటి డైరెక్టర్ మాళోత్ బావుసింగ్, ఆత్మకమిటి డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల ఘన విజయం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ముగ్గురు విద్యార్థినుల ఘన విజయం సాధించారు. సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాలలో బి.కామ్ జనరల్లో చదివిన విద్యార్థులు టి.దివ్య, ఏ.అలేఖ్య, కె.శ్రీవేణి సెంట్రల్ యూనివర్సిటీ అయినా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీలో పి.జి తెలుగులో ప్రవేశం పొందారని కళాశాల ప్రిన్సిపాల్, బోయిన ఝాన్సీ తెలియ జేశారు. వారు తమ ప్రతిభ నీ చాటినందుకు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులని అభినందనలు తెలియజేశారు.





# ఘనంగా కోనేరు చిన్ని పుట్టినరోజు వేడుకలు

**పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ**





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, కోనేరు అభిమానులు శనివారం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, కోనేరు అభిమానులు మాట్లాడుతూ చిన్నిజన్మదిన సందర్భంగా వారు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు అలంకరించాలని మనసారా కోరుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయుటకు కోనేరు చిన్ని నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతా నాగరాజు,ధర్మపురి ప్రసాద్, కుసుమ రాజ వెంకటరమణ, బి.బాబు గౌడ్, మెడిద సాయి శరణం గౌడ్,ఎండీ. అజీమ్,మాలోత్ చంద్రు, రవి,దుర్గ, రవీందర్,నాగరాజు,విజయ్, అశోక్, నరసింహ, రాజు, దీపు, సుజాత, దేవి, నందిని, రుద్ర, చైతన్య, శిరీష, సునీత, అరుణ, రమణ, పద్మ, అస్లీ, సల్తా, మంగ, కవిత, ఈరమ్మ, మధుర, శృతి, పార్వతి, శ్రావణి సౌందర్య, మంజుల, భాగ్యలక్ష్మి, ప్రమీల, లలిత, సామ్రాజ్యం, గామిలి, నిలమ్మా, సరోజ,సక్కు భాయి,మంగ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలంలో ఉన్న క్రాంతి విద్యాలయంలో ఆగస్టు 3న స్నేహితుల దినోత్సవాన్ని ప్రారంభించుకొని ఆనందోత్సాహాలు విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సొంతంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్లు తయారు చేసుకుని వచ్చి విద్యార్థులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సోమరౌతు. శ్రీనివాసరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి స్నేహితుల అనుబంధం మనిషి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్నేహబంధాలను మరింత పటిష్టం చేయడం, ఒకరినొకరు గౌరవించడం, మైత్రి భావన పెంపొందించడం లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.ం

# ఈనెల 9న ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి





**భద్రాచలం ఐటీడీఏ పీవో బి, రాహుల్..**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 9న, జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది అద్భుతముగా ఉండాలని,గిరిజనుల సంప్రదాయ పండుగ కనుక వేడుకలకు అన్ని రకాల సహాయ సహకారాలు ఐటిడి అందిస్తుందని తెలియజేశారు.శనివారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ఆదివాసి తెగల సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ మారుమూల ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగలు ఘనంగా జరుపుకునే వేడుకను తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ఐటిడిఏ తరపున ఆగస్టు 9వ తారీఖు నాడు అందరూ కలిసి ఐకమత్యంగా ఉంటూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఆదివాసి గిరిజనుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వం తరపున విడుదలైన సంక్షేమ పథకాల చాయ చిత్ర ప్రదర్శనశాలల ఏర్పాట్లు, ట్రైబల్ కల్చర్, మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, అన్ని ఆదివాసి సంఘాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించడం, ప్రముఖుల ప్రసంగాలతో పాటు, ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు వ్యవసాయం చేసుకునేటప్పుడు భూమి పండుగ చేయడం గిరిజన ఆదివాసీల ఆచారం కనుక వారి హక్కులను కాపాడుకోవడానికి సమాజానికి తెలియజేసే స్థాయికి ఆదివాసి గిరిజనులు ఎదిగారని వీరి సంక్షేమం కోసం ఐటీడీఏ ను ఏర్పాటు చేయడం జరిగిందని, సమన్వయ కమిటీ సభ్యులు అందరూ కోఆర్డినేషన్ తో గిరిజన భవనంలో ఏర్పాట్లు జరగాలని ఆదేశించారు.. సన్మాన గ్రహీతలను కూడా మీరే గుర్తించి జాబితా అందించాలని, ఈ ఏడాది వినుత్నంగా ఆదివాసి తెగల ఇలవేల్పుల గ్రంథం పాతతరం గిరిజన పెద్దలను అడిగి తెలుసుకుని సేకరిస్తున్నామని 500 సంవత్సరాల క్రితం ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు వారి గోత్రాలు 3000 సంవత్సరాలైనా చెక్కుచెదరకుండా ఉండడానికి, రాబోయే తరానికి తెలియజేయడానికి వివిధ తెగల తలపతులు, ఆర్తి బిడ్డల సమక్షంలో సేకరించిన వివరాలను పూర్తిస్థాయిలో రూపొందించి ఆగస్టు 9న ఆవిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని అందుకు కార్యాచరణ కమిటీ సభ్యులు సలహాలు సూచనలు అందించి ఇలవేల్పుల గ్రంథమును పూర్తిస్థాయిలో రూపుదిద్దుకునేలా సహకారం అందించాలని, అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు అధికారులతో ఐక్య కార్యాచరణ కమిటీ నియమించి కమిటీ సూచనలు మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని, ఆదివాసి సంఘ నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, మేనేజర్ ఆదినారాయణ వివిధ ఆదివాసి సంఘాల నాయకులు రమణయ్య, కృష్ణ, చినబాబు దొర, కుంజ ధర్మ, రమేష్, శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎమ్మెల్యే జారే ఆది నారాయణ విస్తృత పర్యటన

**రహదారి పునరుద్ధరణ పనులు ప్రారంభం**

**పలు వినతులపై వివరణ**





**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వరావుపేట పట్టణపరిధిలో శాసనసభ్యులు జారీ ఆదినారాయణ శనివారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా భద్రాచలం రోడ్ లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ మేరకు ప్రజల నుండి వినతులను, ఫిర్యాదులను స్వీకరించి సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఖమ్మం టు దేవరపల్లి హైవేలో అశ్వారావుపేట సమీపంలో రహదారి డ్యామేజ్ అయినందున దాని పునరుద్ధరణ కు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిధులు మంజూరు చేసారు. ఈ క్రమంలో వి కే డి వి ఎస్ కాలేజీ నుంచి రింగ్ రోడ్డు వరకు బీటీ రోడ్డు పునరుద్దరణతో దాని రెండు వైపులా 8.75 మీటర్లు రెండు వెడల్పు విస్తరించనున్నారు. రూ.10 కోట్లతో బీటీ రోడ్డు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజ్ డివైడర్ లు ఏర్పాటు చేయనున్న పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఐదు రోజుల పాటు జరగనున్న ఆకాంక్ష మేళ జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప నుండి ముల్లు వేరు చేయుట, చేప ఎరువులు తయారీ, చేప రసం తయారీ, సర్క్యులేటేడ్ అక్వాకల్చర్ సిస్టమ్ కార్యక్రమాలు గురించి ప్రదర్శన జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె చేపల పెంపకం పై ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం అందించే రాయితీలు ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, దండాబత్తుల నరేష్,సుంకవల్లి వీరభద్ర రావు, మత్స్యశాఖ అధికారులు మిడియం మంగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాపు ఏర్పాటు కోసం గ్రామసభ ఆమోదం

**గ్రామానికి 500 మీటర్ల దూరంలో షాపులు ఏర్పాటుకు గ్రామసభ అంగీకారం**

**చంద్రుగొండ అయన్నపాలెంలో వేరువేరుగా షాపులు పెట్టేందుకు గ్రామసభ ఆమోదం**



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండల కేంద్రంలో రెండు లిక్కర్ షాపులు ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన గ్రామ ఆమోదం తెలిపింది. శనివారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో లిక్కర్ షాపులు ఏర్పాటు చేయాలని 90 శాతం మంది, లిక్కర్ షాపులు వద్దని 10 శాతం మంది స్పష్టం చేశారు. దీంతో మెజార్టీ మెంబర్ల షాపులు కావాలని ఆమోదం తెలపడంతో లిక్కర్ షాపులు ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం పొందింది. ఇదిలా ఉండగా రెండు మధ్యల షాపుల్లో ఒకటి చంద్రుగొండ మండల కేంద్రంలో, రెండవది అయన్నపాలెంలో ఏర్పాటు చేయాలని. అలాగే షాపులు ఊరికి 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని. మద్యం షాపుల్లోనే బ్రాండెడ్ మందు అమ్మేలా చర్యలు తీసుకోవాలని. గ్రామస్తులు ఆప్కారి ఎస్సైను కోరారు. ఆయన కూడా అలాగే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కొనగండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, నరుకుల్ల సత్యనారాయణ, చీదెళ్ళ పవన్ కుమార్, కేశబోయిన నరసింహారావు, బోగీ కృష్ణయ్య, మరకాల రవీందర్, నరుకుల్ల వాసు, సూర వెంకటేశ్వర్లు, అప్పాజీ, అన్వర్, పుల్లయ్య, మాజీ సర్పంచు రుక్మిణి, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –**ఇల్లందు నుంచి లక్ష్మీపురం వెళ్తుండగా మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురికి త్రీవ గాయాలైన సంఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. కల్తీ హనుమంతు తన తల్లి సమ్మక్క, అనురాధలతో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కేజీబీవీ మూల సమీపంలో లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో త్రీవంగా గాయపడిన వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

# పోడు సాగుని అడ్డుకున్న అటవీ అధికారులు

**– అటవీ, రెవెన్యూ శాఖల జాయింట్ సర్వే**

**–పోలీసుల జోక్యంతో సద్దుమనిగిన వివాదం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

అటవీ అధికారులు పోడు వ్యవసాయ రైతులను అడ్డుకున్నారు. అడ్డుపడ్డ అటవీ అధికారులు, పోడు రైతులు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం తాళ్లపెంట ఈస్ట్ బిట్, లింగగూడెం పీటీ పరిధిలోని లింగగూడెం గ్రామానికి చెందిన కొందరు పోడు వ్యవసాయానికి ప్రయత్నిస్తుండగా అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. దీంతోవారి మధ్య వివాదం చోటుచేసుకోవడంతో శనివారం అటవీ శాఖ అధికారులు పోలీసుల సమక్షంలో, ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. సర్వేలో అటవీ భూమని ఆధారాలు సమర్పించారు. రిజర్వ్ ఫారెస్ట్ భూమిగా రెవిన్యూ అధికారులు సమీక్షించి ధ్రువీకరించిన్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ భూమిలో గత 20 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకున్నట్లు ఆధారాలు ఉంటే సమర్పించాలని వ్యవసాయదారులను రెవెన్యూ అధికారులు ఆదేశించారు. అందుకు నాలుగు రోజులు వ్యవధి పోడు రైతులు కోరారు. ఇట్టి విషయం ఒక కొలిక్కి వచ్చేవరకు ఫారెస్ట్ అధికారులు, పోడు వ్యవసాయదారులు సదరు భూమిలో ఎటువంటి కార్యకలాపాలు





చేయరాదని పోలీసు అధికారులు సూచడంతో ఇరువురు అంగీకారంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎఫ్ఆర్ఓ ఉమా, ఎస్ ఐ కే వెంకటేష్, సర్వేయర్ ఈశ్వరి, ఆర్ ఐ సక్రు, అటవీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ తో ప్రజల అవస్థలు

**బోనకల్ సూర్య( మేజర్ న్యూస్):**

న్యూస్ నిమిషాల వ్యవధిలో రైల్వే గేట్ ను మూసివేస్తుండడంతో ప్రజల అవస్థలు పడుతూ పడిగాపులు కాస్తున్న పరిస్థితులు మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో నెలకొంది. విజయవాడ– కాజీపేట ప్రధాన రైలు మార్గంలో గోవిందాపురం ఏ గ్రామం వద్ద గత కొద్ది కాలంగా మూడో రైల్వే లైన్ పనులు జరుగుతున్నాయి. నిమిషాల వ్యవధిలో ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు కొనసాగుతుండడంతో రైల్వే గేట్ మూసి ఉండడంతో ఎన్టీఆర్ జిల్లా కంభంపాడుతో పాటు గోవిందాపురం ఏ, తదితర గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మార్గం ద్వారా మధిర, బోనకల్, ఖమ్మం తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు, వాహనదారులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు ఇటీవల రైల్వే గేట్ కు సమీపంలో నూతన అండర్ బ్రిడ్జిని ప్రభుత్వం మంజూరు



చేసింది. ప్రజల, వాహనదారుల అవస్థలను గమనించి గోవిందాపురం ఏ రైల్వే గేట్ సమీపంలో నూతన రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటుచేసి ప్రజల అవస్థలను తొలగించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు.

# వంట కార్మికులను తొలగిస్తే సహించేదే లేదు

**–విజయలక్ష్మి**

**–ఎం ఈ ఓ కు సమ్మె నోటీసు అందించిన వంట కార్మికులు**

**–ఆగస్టు 6 తారీకు వంట బంద్**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**




.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 6 వ తేదీన వంటలు బంద్ చేసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వంట కార్మికులు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు శనివారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఎంఈఓ తో సమావేశమై మండలంలో వంట కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో వంట కార్మికురాలుపై హెచ్ఎం ఆరోపణలు చేయడంతో కార్మికురాలతో మాట్లాడి ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను డిమాండ్ చేశారు. ఈశ్వర మాదారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణాలు లేకుండా తొలగించారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులను రాజకీయా ఇతరత్రా కారణాలవల్ల తొలగిస్తున్నారని అలా తొలగించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంఘం మండల అధ్యక్షురాలు నెల్లూరు కోటమ్మను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం మండల కార్యదర్శి మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం!

**– గోవింద్రా రాల సెక్టార్ సూపర్వైజర్ లలితమ్మ.**

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవం తంగా ఉంటారని కామేపల్లి మండలం గోవింద్రాల ఐసిడిఎస్ సూపరై వ్జర్లలితమ్మ అన్నారు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రాయిగూడెం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతల ను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని. అంతేకాకుండా ఆరు నెలలు వచ్చే అంతవరకు తల్లిపాలు ఇవ్వాలని ఆరు నెలల నుంచి రెండు సంవత్సరముల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన రొ మ్ము. గర్భాశయ క్యాన్సర్లకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు. పి రాములు. స్థానిక ఏఎన్ఎంలు ముంతాజ్. గురవమ్మ. అంగన్వాడీ టీచర్. కమల మ్మ. అవంతిక ఆశ వర్కర్ కోటమ్మ. గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తక పరిచయం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఆంగ్ల వ్యాకరణంతో పెద్దగా అవసరం లేకుండానే స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవచ్చని రచయిత యం రాంప్రదీప్ తెలిపారు. పల్లి మండలం కొత్తగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తాను రచించిన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాన్ని పరిచయం చేసారు. రూమ్ ఇంగ్లీష్ పుస్తక ప్రాముఖ్యతను వివరించారు. ఇంగ్లీష్ నేర్చుకునే సమయంలో దొర్లే వ్యాకరణ దోషాల గురించి ఆందోళన ఉండవలసిన అవసరం లేదని సూచించారు. ఈ పుస్తక పఠనంతో ఇంగ్లీష్ భాషను అవగాహన చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మోహన్ రావు, ఆంగ్ల ఉపాధ్యాయిని కె. వనదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే అమృతం

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలో బీరపల్లి క్లస్టర్ పరిధిలో కల్లూరు గూడెం గ్రామం నందు తల్లి పాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్ వైజాగ్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలు ఇవ్వాలని అమ్మ పాలు నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగటానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి వివిధ రకాల పోషకాలు ఉంటాయి శిశువు పెరుగుదలకు ఉపయోగపడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వీర వెంకమ్మ రమాదేవి ఏఎన్ఎం మారేశ్వరి తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## కేపిఆర్ హెూమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భీమవరం గ్రా మానికి చెందిన కేపిఆర్ హెూమ్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు యర్రమల పూర్ణచంద్రారెడ్డి వితరణతో ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు వెంకమ్మ చేతుల మీదగా సైకిల్స్ ను విద్యార్థులకు శని వారం అందజేశారు. చొప్పకట్లపాలెం నుంచి మామునూరు పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక సైకిల్ చొప్పున ఇవ్వటం జరి గింది. సందర్భంగా వెంకమ్మ మాట్లాడుతూ దాతల సహాయం ఉంటే ప్రభుత్వ పాఠశాల బలోపేతం అవుతాయని, అన్నారు. పూర్ణచ ంద్రారెడ్డికి ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శైలజ, పుల్లయ్య,మారాబత్తుల జమలయ్య, కోట బాబి, శంకర్,లక్ష్మీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి....కేవీపీఎస్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు.ఆశ్రమ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోరుతూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ బృందం మండలంలోని గొల్లగూడెం గ్రామ వద్ద గల గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాలను,పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు.హాస్టల్లో 421 మంది విద్యార్థులు ఉన్నారని వారికి సరిపడా బాత్రూములు,బెడ్స్ లేవని విద్యార్థులంతా నేలపైనే పడుకుంటున్నారని కనీసం పరుపులు కూడా ఇవ్వలేదని ఉన్నతాధికారుల వెంటనే స్పందించి విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు మాట్లాడుతూ... గత వారం రోజుల క్రితం ఆశ్రమ పాఠశాలలో అనుమానస్పద స్థితిలో విద్యార్థిని మృతి చెందడం బాధాకరమన్నారు. రాబోయే సీజన్లో విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని కావున,విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి తెలిపారు. కోతుల బెడద ఉన్నందున పాఠశాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,వేడి నీళ్లు అందజేయాలని,ఒకేసారి వందమంది కూర్చునేలా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.421 మంది విద్యార్థులకు 8 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని,కనీసం 12 మంది కావాలని, సరిపడా సిబ్బందిని నియమించాలని కోరారు.ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించేందుకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో త్వరలోనే కలెక్టర్ ను, మంత్రి పొంగులేటిని కలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు అరేంపుల ఉప్పలయ్య,మండల నాయకులు ఏపూరి మల్సూర్,తుమాటి వంశీ,వెలుతురు రామనాథం,నూకల బాలరాజు,ఎల్.సైదులు, నందిపాటి లక్ష్మయ్య,మునగాల నాగయ్య, మాతంగి వెంకన్న,ఏపూరి వర కుమార్,వెలుతురు పుల్లారావు,అరేంపుల సురేష్,పడిశాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికలు గ్రామాల అభివృద్ధిపై సదస్సు

## -జిల్లా కార్యాలయంలో పార్టీ సమావేశం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ కార్య నిర్వాహకులు గంట వినయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. సంస్థాగత ఎన్నికలతో గ్రామాల అనే అంశంపై అవగాహన కల్పించేందుకు హైదరాబాదులో మూడు రోజులు శిక్షణా సదస్సులను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నేతలతో చర్చించారు. పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై చర్చించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మేకతోట్టి కాంతయ్య, ఈడ కమలాకర్, కాక వెంకటేశ్వరరావు, చిలక బత్తుల చెన్నారావు, జిల్లెల్ల నరసింహస్వామి, ఓర్సు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్.ఐ తార పుట్టినరోజు నా పేద విద్యార్థులకు వితరణ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ప్రభుత్వ విద్యార్థుల నడుమ ఓ ఎన్.ఆర్.ఐ పుట్టిన రోజు వేడుకలను వారి తాత, అమ్మమ్మ గాదె నరసింహా రెడ్డి అరుణ, తాతయ్య నాయనమ్మ లు చాడ కొమురరెడ్డి, దేవేంద్ర లు నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోఘనంగ నిర్వహించారు. వారి కుమార్తె, అల్లుడు చాడ స్రవంతి, నిఖిల్ (అమెరిక ) ల ఏకైక కుమార్తె తార (ఎన్ ఆర్ ఐ) రెండవ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని బాచారం ప్రాథమిక పాఠశాలలో నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గాదె నరసింహా రెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధి కి దోహదపడుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన సుమారు రూ.5 వేల విలువ గల బ్యాగ్ లు, పలకలు, బలపాలు అందజేశారు. వారి మధ్యనే తన మనుమరాలు తార జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, హెచ్ ఎం సత్తార్, విశ్రాంత హెచ్ ఎం ఐ వెంకటేశ్వర రావు, అంగన్వాడీ టీచర్ హైమావతితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్కు సన్మానం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం సిపిఐ శాఖ, ఏదులాపురంలోని ఎస్సీ కాలనీ, వరంగల్ క్రాస్ రోడ్డు లోని శాబాద్ నగర్, వెంకట్ సుధా నగర్ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏదులాపురం మున్సిపాలిటీ ఏఐటీయుసి మహిళా వర్కర్స్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల సమితి సభ్యులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డల పాలిట అమృతం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని తాళ్లమడ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శనివారం నాడు డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిపాల యొక్క లాభాలు ,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ బిడ్డకు తల్లిపాలు ఒక అమృతం లాంటిది అని తెలియజేస్తూ ,తల్లిపాలు ఇచ్చే విధానం విషయాలపై అవగాహన కల్పించి తల్లులు పిల్లలతో పాటుగా ర్యాలీని నిర్వహించి తల్లిపాల గురించి వివరించినారు. .అదేవిధంగా మునగాకు యొక్క ఉపయోగాలు వివరించి ప్రతి ఒక్కరూ మునగాకు వాడవలసినదిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం హెచ్ వి సారా రాణి , స్కూల్ హెచ్ఎం నరసింహారావు ,స్కూల్ టీచర్ లక్ష్మీ ,అంగన్వాడీ టీచర్స్ సత్యవేణి నాగలక్ష్మి ఏఎన్ఎం నాగమణి , ఆశ కృష్ణవేణి ,తల్లులు హాజరైనారు

# రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ బ్రోచర్ ఆవిష్కరణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ బ్రోచర్ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెమోరియల్ కన్వీనర్ మహమ్మద్ మథిన్ మాట్లాడుతూ.. ఆగస్టు 5 నుంచి అండర్ 12 ట్రోఫీ ప్రారంభం కానుంది అన్నారు. ఆసక్తిగల స్కూలు విద్యార్థులు పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు. మరింత సమాచారం కోసం 93466 242410 నెంబర్ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, రంజిత్ కుమార్ , మిర్యాల నరుణ్ తేజ్ , రెబ్బగొండ్ల గోపి, శీలం వెంకన్న , ఆవుల మురళి పాల్గొన్నారు.

# పలువురికి బిఆర్ఎస్ నేత కమల్ రాజు పరామర్శ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ మధిర ఇంచార్జ్ లింగాల కమలరాజు శనివారం మండలంలోని చిరునోముల గ్రామంలో పర్యటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందిన బిఆర్ఎస్ మండల నాయకులు రేగళ్ల వీరయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన యువకులను కలిసి వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణలను మండల నాయకులతో చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ జెండా ఎగిరేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, టిఆర్ఎస్ మండల కార్మిక సంఘం అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, మండల రైతు సంఘం నాయకులు వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సదనం పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-చిన్నారులకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ కు ప్రణాళిక సిద్ధం చేయాలి**

**-బాల సదనంలోని పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీకరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటిల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్లు లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శిశుగృహాలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సి.డబ్ల్యు.సి చైర్ పర్సన్ భారతరాణి లతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని, ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు. బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు. బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను రెనోవేట్ చేస్తూ అక్కడ కౌన్సెలింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బాలల సదనంలోని పిల్లలకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సి.డబ్ల్యు.సి. చైర్ పర్సన్ భారత రాణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు మంచి మనస్సు ఉన్న కలెక్టర్ లు రావడం మన అదృష్టం అని అన్నారు. యూ.పి.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల్లో జిల్లా కలెక్టర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని, కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని, బాలసదనంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి మేలు చేసేలా తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సి.డి.పి.ఓ., డిసిపిఓ విష్ణువందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మామిళ్ళగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్రెండ్షిప్ డే జోష్






**సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం నగరం శ్రీ చైతన్య పాఠశాల ప్రీ ప్రైమరీ పిల్లలకు ఫ్రెండ్షిప్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పిల్లలు ఉత్సాహంతో జరుపు కున్నారు. ప్రతి విద్యార్థి తమ స్నేహితులతో కలిసి ఆనందంగా ఆటలు ఆడారు మరియు గేయాలు పాడారు. పిల్లలందరూ ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వీట్లు తినిపించుకున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య ,డీజి ఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ , ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి పి పి టి ఇంచార్జ్ గీత, మరియు ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఫ్రెండ్ షిప్ డే జోష్..












**సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

స్నేహబంధం విశిష్టతను తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటి చెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుండి స్నేహబంధానికి విశిష్టత ఉందని తెలిపారు. ధనిక,పేద, కుల,మత,వర్గ బేధాలు లేకుండా స్నేహబంధం ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నారు అని తెలిపారు. పూర్వకాలంలో శ్రీకృష్ణుడు-కుచేలుడు,దుర్యోధనుడు-కర్ణుడు తదితరుల స్నేహాలు ఇప్పటికీ



ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సోషల్ మీడియా యుగంలోనూ స్నేహబంధాలు పదిలంగా, రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తులకు మొదట గుర్తుకొచ్చే బంధం స్నేహితులేనని, ఈ స్నేహాలు చిరకాలం,జీవితాంతం మనుగడ సాగిస్తూనే ఉంటున్నాయని తెలిపారు.

తమ పాఠశాలలో విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, దీని ద్వారా చిన్నతనం నుండే ఫ్రెండ్షిప్ విలువ తెలుసుకొని భవిష్యత్తులో మిత్ర బంధాన్ని కొనసాగిస్తూ ఆత్మీయంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



**ఎర్రుపాలెం, ఆగస్టు - 02:సూర్య మేజర్ న్యూస్**

పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి రైతు హృదయాభిమానానికి నిదర్శనం



**కూసుమంచి -సూర్య మేజర్ న్యూస్**

కూసుమంచి మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలంలో అరుదైన విధంగా అభిమానాన్ని వ్యక్తం చేశారు. నారు కట్టలతోనే %PSR% అక్షరాలను రూపొందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్ల తన అనురాగాన్ని తెలియజేశారు.పొలంలో మట్టిలో మునిగి కష్టాలు భరిస్తూ పంటను పెంచే రైతు హృదయంలో చోటు దక్కింది పొంగులేటి పేరు. తన ప్రేరణగా భావించే నాయకుడి అక్షరాలను నారు కట్టలతో రాసి తన అభిమానాన్ని వినూత్నంగా ప్రతిబింబించాడు.రైతు హృదయాల్లో ఇంత స్థానం సంపాదించడం పొంగులేటి ప్రజాప్రియతకు నిదర్శనం అని గ్రామస్థులు చెబుతున్నారు.

# గోదారి వరదల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## –భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–

గోదావరి వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం,వెంకటరావు అన్నారు. లోతట్టు ప్రాంతాల మండలాల్లో ఉన్న ప్రజలు అకస్మాత్తుగా వరదలు పెరిగినప్పుడు పోలీ సులు, అధికారుల దృష్టికి వెంటనే ఆ సమస్యను తీసుకురావాలని ఆయన సూచించారు. గోదారి వరదల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాం గాన్ని అలర్ట్ చేశామని తెలిపారు.ఈ క్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం 24 గంటలు అందుబాటులో ఉంటుందని ప్రజలిచ్చిన సమా చారం మేరకు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారని తెలియజే శారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారథ్యంలో గోదావరి వరదల పై సమావేశం నిర్వహించారు. భద్రాచలం, దుమ్మగూడెం, బూర్గంపాడు మండల లో ముంపు కు గురికానున్న లోతట్టు గ్రామాల ప్రజల ను ఎత్తయిన ప్రాంతాలకు తరలించుటకు భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు తో కలిసి పోలీసు రెవెన్యూ యంత్రాంగం పని చేయుటకు అప్రమత్తంగా ఉందనిఅయన పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ముంపుకు గురి అయ్యే మండలాలో ఉన్న గ్రామాలలో అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించారు. అకస్మాత్తుగా గోదావరి వరద పెరిగినప్పుడు వరదకు కొట్టుకు పోయేటప్పుడు భయపడకుండా లైఫ్ జాకెట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలి రావచ్చని ఆయన గుర్తు చేశారు.. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గోదారి





వరద భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగుతూ ఉంటాయని, వాగు దాటేటప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు ఎవరైనా తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి వాగులు దాటాలని తెలిపారు.గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన రక్షణ చర్యలపై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం డెమో ద్వారా తప్పనిసరిగా గ్రామాలలోని ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. గోదావరి వరద ముంపు, ముప్పుకు దగ్గరగా ఉన్న గ్రామాలలో ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండ అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించ వలసిన బాధ్యత రెవెన్యూ, పోలీస్,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం పైన ఉంది కనుక ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలి అని సూచించారు. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన ప్రజలకు సిపిఆర్ ద్వారా ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చని సిపిఆర్ కి సంబంధించిన అవగాహన కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు.

ఈ క్రమంలో వరదలలో కొట్టుక పోతున్న వారిని ఏ విధంగా కాపాడాలో ఎన్ డి ఆర్ ఎఫ్ ఐ అధికారుల బృందం వేదికపై ప్రాక్టికల్ డెమో చూపించారు.ఈ కార్యక్ర మంలో భద్రాచలం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కె, దామోదర్రావు, డిప్యూటీ తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు, ఎన్ డి ఆర్ ఎఫ్ టెన్త్ బెటాలియన్ డిఎఫ్ఓలు ఇమజ్, కోటేశ్వరరావు, మంగరాజు, నరేందర్ రెవెన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆకలి కేకలు

## –ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారంటూ విద్యార్థుల ఆవేదన





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –

మండల పరిధిలోని చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూను సరిగా పాటించకుండా ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారంటూ శనివారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్పాహారంలో రోజుకు ఒక వెరైటీ పెట్టాల్సి ఉండగా రోజు కిచిడి ఏ పెడుతున్నారని తెలిపారు. హాస్టల్ గదులలో ఫ్యాన్లు పనిచేయ కపోవడంతో దోమలు కుట్టి జ్వరాలు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం మెనూ ఛార్జీలు పెంచినప్పటికీ మెనూ పాటించడం లేదని కాంట్రాక్టర్ తెచ్చే కుళ్ళిన అరటికాయలను పెడుతున్నారని తెలిపారు. ఇకనైనా సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు సమస్యను పరిష్కరించి మెనూను సక్రమంగా అందించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

# విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం వైద్యాశాల సౌకర్యం







ఖమ్మం (సూర్య బ్యూరో): శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన (ఇన్ఫర్మేరీ రూమ్) వైద్యాశాల గదిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారితో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ప్రాభించారు.ఈ సందర్బంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపా యాలతో పాటుపాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారోగ్య సమస్యలు, మెడికల్ అత్యవసర పరిస్థితులలో విద్యార్థులు ప్రాథమిక వైద్య సహాయం పొందే ముఖ్యమైన సౌకర్యాన్ని స్కూల్ అవ రణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,. ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, యూనిట్ డాక్టర్ వేణుమాధవ్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్, పార్మాసిస్ట్ పోస్ట్ లని వెంటనే భర్తీ చేయాలి

## –అన్ని రకాల రక్త పరీక్షలు పి హెచ్ సి లోనే చేయాలి

## –పాము, తెలు, కుక్క కాటు వ్యాక్సిన్ లు అందుబాటులో ఉండాలి

ఇల్లందు, సూర్య మేజర్ (న్యూస్)–

ఇల్లందు మండలం కొమరారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని కొమరారం గ్రామ అధ్యక్షులు బాధాత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు యద్దలపల్లి సావిత్రి, ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి ఎలుగు శాంతరావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్ లో లో వందల సంఖ్యలో డాక్టర్, నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, పార్మాసిస్ట్ పోస్టులు ఖాళీ గా ఉన్నాయని, సరైన సౌకర్యం సిబ్బంది కొరత అలా ఉంచితే రోగులకు హాస్పిటల్స్ లో కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు, ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్ని శాఖలలో ఉన్న కాంట్రాక్టర్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలకులు వైద్యరంగంలో కాంట్రాక్టర్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వేలాదిమంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేద ప్రజల కు ప్రభుత్వం నాణ్యమైన వైద్యం అందించడం లో ప్రభుత్వం విఫలం అయిందని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అరకొర ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం లేక పేద ప్రజలు ప్రైవేట్



హాస్పిటల్స్ కు వెళితే వైద్యం కోసం అప్పులు అయి ఆస్తులు అమ్ముకుంటున్నారన్నారు. వర్షాకాల సీజన్లో రీజనల్ వ్యాధులైన టైపాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విశ జ్వరాలు ప్రబల కుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాము, కుక్క కాటు కు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య రంగంలో ఖాళీ గా ఉన్న పోస్ట్ లు భర్తీ చేయాలనీ లేనియెడల ప్రగతిశీల మహిళా సంఘం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని తెలిపారు. 4న జరిగే డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బుర్రి పద్మ గుగులోత్ కమల తనకం పద్మ ఇస్లావత్ బుజ్జి ఇరుప సమ్మక్క పసుపులేటి సతీష్ భూక్య పాష ఇస్లావత్ కోటేష్ కాంపాటి రాములు ధరావత్ దేవా వాంకుడోత్ శంకర్ తనకం సత్యం కుంజ సమ్మన్న భూక్యా బద్రు పిల్లి జార్జి తదితరులు పాల్గొన్నారు.

# 3 లక్షల విలువ గల సామాగ్రి పాఠశాలలకు వితరణ

## – ఎమ్మెల్యే మట్టా దంపతుల చేతుల మీదుగా అందజేత.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాలలకు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో సుమారు మూడు లక్షల విలువగల స్కూల్ ఫర్నిచర్ ను వితరణగా అందజేసింది . విద్యార్థులు కూర్చోవడానికి అనువుగా కుర్చీలు, టేబుల్స్, పాఠశాల సామాగ్రి భద్రపరచుకోవడానికి బీరువాలు, అలమరాలు వితరణలో ఉన్నాయి. ఈ సామాగ్రిని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యకు మించిన వసతులు కల్పించడంలో సహకరిస్తున్న సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావును ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ ఎన్.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఎం.వి రమణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు, భాస్కరరావు, మాధవి లత, ఉపాధ్యాయులు ఎం.శ్రీలత, లక్ష్మణరావు



గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, నరుకుళ్ళ రవి, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, బీసీ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన

### -రాయల నాగేశ్వరరావు,దుర్గాప్రసాద్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని కోనాయిగూడెం లో ఇటీవల మృతి చెందిన వద్దె భాగ్యమ్మ కుటుంబాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు పరామర్శించారు.శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుమారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వద్దె జగన్ ను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొమ్మినేని పుష్పావతి,కొచ్చర్ల శ్రీనివాసరావు,కొమ్మినేని విజయ్బాబు,పాకనాటి కన్నారెడ్డి,మేకల వెంకటేశ్వర్లు, ఉండమోదుగుల శ్రీనివాసరావు,తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు,తీగ రాములు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

### -ప్రజా పాలన సర్కారు పై బిజెపి ఫైర్





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.,..**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ లో జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని రేవంత్ రెడ్డి గల్లా పట్టుకొని అడగగలిగే సత్తా ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ కి ఉందన్నారు. ఢిల్లీకి పోయి డ్రామాలు చేసినంత మాత్రాన బిజెపి పై మీరు వేస్తున్న నిందను ప్రజలు నమ్మరు. మీకు చిత్తశుద్ధి ఉంటే మంత్రి పదవిలో 42 శాతం బీసీలకు ఇవ్వండి. బీసీ రిజర్వేషన్ల లో ముస్లింలను తీసివేస్తే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత భారతీయ జనతా పార్టీది అని అన్నారు.

## నిరుపేద విద్యార్థులకు ప్లేట్లు వితరణ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్ట్ 2 :**





స్థానిక అంబేద్కర్ నగర్ యుపీ ఎస్ సీ పాఠశాల నందు శనివారం స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నారుమళ్ళ బాబురావు సతీమణి నారుమళ్ళ చంద్రకళ జ్ఞాపకార్థం 62 మంది విద్యార్థులకు ప్లేట్లు అందించడం జరిగింది. నారుమళ్ళ బాబురావు స్ఫూర్తి ఫౌండేషన్ వారు అడిగిన వెంటనే దాతృత్వ స్వభావంతో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ నాయక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రామానుజ చార్యులు, రఘు, స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన నాగరాజు, ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ పాల్గొనడం జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలోకి ప్లేట్లు అందించిన నారుమళ్ళ బాబురావు కి పాఠశాల తరుపున, ఫౌండేషన్ వారి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పథకం రక్షణకై వర్గ పోరాటాలు బలోపేతం చేయాలి

### – జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి 'పొన్నం'

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణకై వర్గ పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బోనకల్ లోని స్థానిక సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని విమర్శించారు. ఆ కుట్రలను తిప్పుకొట్టేందుకు వ్యవసాయ కార్మికులంతా ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా తెల్లాకుల శ్రీనివాసరావు, కార్యదర్శిగా బంధం శ్రీనివాసరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్ర శ్రీను వత్సవాయి జానకి రాముడు చింతలచెరువు కోటేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు బంధం వెంకటరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు చట్టాలు తెలియాలి ఆ చట్టాలను వినియోగించుకొని రైతులు ఎదగాలి

### – భూభారతి ద్వారా రైతుల అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

### -ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య

### -రైతు కమిషన్ డైరెక్టర్ భూభారతి సునీల్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టాలు ప్రతి రైతు కు తెలియాలని ఆ చట్టాలను వినియోగించుకొని రైతులు ఎదగాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సాగు న్యాయ యాత్ర సదస్సులో వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రైతుల సాగుకు న్యాయ సేవలు అందాలని ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ప్రతి రైతుకు చట్టాల గురించి తెలియాలని ఆ చట్టాలను వినియోగించుకొని రైతులు ఎదగాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా రైతుల అన్ని సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని రైతులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పారు. రాష్ట్రంలో సర్వే నంబర్ల లో ఉన్న భూమి కంటే 1 లక్ష50 వేల ఎకరాలు అదనంగా గత ప్రభుత్వం రికార్డులలో ఎక్కించిందని వెల్లడించారు. భూభారతి చట్టం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. ఎంతోకాలంగా పోడు సాగు చేసుకుంటున్న భూములు 7 లక్షల ఎకరాలు రెండు లక్షల మంది రైతుల పేరు మీద పట్టాలయ్యాయని మిగతా పోడు భూములు కూడ రికార్డులో ఎక్కాల్సి ఉందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు కమిషన్ ఏర్పాటు చేసిందని నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించడం జరిగిందని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామిరెడ్డి గోపాల్ రెడ్డి వెల్లడించారు. అంతకుముందు పాత లింగాల గ్రామంలో సాగు న్యాయ యాత్ర బృందం రైతుల పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి సాగు వివరాలు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, అగ్రికల్చర్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, డైరెక్టర్ బావ్ సింగ్ పలువురు మాజీ ఎంపిటిసి సభ్యులు మాజీ సర్పంచ్ లు పలువురు రైతులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో గ్రామాలకు మహర్దశ

### -కోనాయిగూడెం మాజీ సర్పంచ్ తురక పాపయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో గ్రామాలకు మహర్దశ పట్టిం దని కోనాయిగూడెం మాజీ సర్పంచ్ తురక పాపయ్య అన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో ఎస్సీ సబ్లాన్ రూ.21 లక్షల నిధులు తో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల కు శనివారం మార్కింగ్ ఇచ్చారు.పంచాయతీరాజ్ ఏఈ రహదారుల ను పరిశీలించి...తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ...మంత్రి శ్రీనివాసరెడ్డి వలన గ్రామం లో ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, కమ్యూనిటీ హాలు, అంగన్వాడీ కేంద్రం మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారం కు సబ్స్టేషన్ ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్,మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ,మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పవతి,పార్టీ గ్రామ అధ్యక్షుడు కొచ్చర్ల శ్రీనివాసరావు,నాయకులు మేకల వెంకటేశ్వర్లు, పాకనాటి కన్నా రెడ్డి,కొమ్మినేని విజయబాబు,ఆనం వెంకటరెడ్డి,మేకల అర్జున్,చింతమళ్ళ వెంకటరమణ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సేవలోనే జె ఎస్ ఆర్ ట్రస్ట్

### ట్రస్ట్ చైర్మన్ జాస్తి శ్రీనివాసరావు..



**కల్లూరు ఆగస్టు02(సూర్య న్యూస్):**

మండల పరిధి చంద్రుపట్ల, రఘునాథ గూడెం గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందించటం జె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ జస్తి జాస్తి శ్రీనివాసరావు గొప్ప మనసున్న మానవతావాది అని జొన్నలగడ్డ లక్ష్మణరావు అన్నారు. శనివారం చంద్రుపట్ల మరియు రఘునాథ గూడెం గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి జె ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జే ఎస్ ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో మదర్ థెరిస్సా సేవే ఆదర్శమని ఆ అడుగు జాడల్లో జె ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సేవ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూము నరసింహారావు, విజయ దాసు, వైకుంఠ బాబురావు, కల్లూరు మండల పారిశుద్ధ సిబ్బంది మండల అధ్యక్షులు మాగంటి రాజశేఖర్, అంగన్వాడి టీచర్లు వి. పద్మ, కె. యశోద, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచాలి!

## -చింతిరాల నాగభూషణం మాదిగ కామేపల్లి మండలం ఇంచార్జ్ ఎమ్మార్పీఎస్.



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

వృద్ధులకు వితంతువులకు మరియు ఒంటరి మహిళలు. వికలాంగులు, బోదకాలు పెన్షన్ దారులు, గీత కార్మికులు,అనేక రకాలుగా పెన్షన్ పొందుతున్నచేయూత పెంచిందారులకు ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చాలి.వృద్ధులకు వితంతులకు వికలాంగులకు మరియు గీత కార్మికులకు బోధకాలు పెన్షన్ దారులకు 2000 రూపాయల నుండి నాలుగు వేలు పెంచాలి. వికలాంగులకు ఇస్తున్న 4000 రూపాయలను 6000 పెన్షన్ వెంటనే పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పండితాపురంలో చేయూత పెన్షన్ దారుల కమిటీ వేయడం జరిగింది ఈ సందర్భంగా చింతీరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ పెన్షన్దారులను ఒక ఓటు కోసమే వినియోగించుకుంటున్న ఈ ప్రభుత్వాలు అధికార పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకునే కాడ లేదు. ప్రతిపక్ష పార్టీలైన వికలాంగుల గురించి వృద్ధుల గురించి వితంతుల గురించి నోరు మెదపడం లేదు కాబట్టి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో జరగబోయే వృద్ధులు వితంతుల వికలాంగుల పెన్షన్ పెంచుటకై 8వ తారీఖున వైరా లో జరగబోయే మహాసభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు కావున పెన్షన్దారులంతా అధిక సంఖ్యలో పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ వి ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గొడుగు రమేష్ ముదిరాజ్. చేత పెంచందారుల గ్రామ అధ్యక్షుడు మోదుగు ఆనందరావు ఉపాధ్యక్షులుగా గంటా శ్రీను ముదిరాజ్ ఆదోరి వీరమ్మ మోదుగు రామారావు మంద రవి గుండ్ల వెంకన్న శిలపాకు ఉపేందర్ మోదుగు రమేష్ వేముల బుచ్చిబాబు మంజుల రామారావు దాసరి సురేష్ దాసరిసీతరాములు దాసరి మాణిక్యం దాసరి నాగరత్నం గుండ్ల మరియమ్మ ఆదోని భద్రమ్మ గంధం వెంకట రాములు శిలపాక సైదమ్మ మోదుగు తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా ఆగస్టు 13న ఎస్కేయం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా పిలుపు....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

ఇటీవల కాలంలో అమెరికా దేశం 100 దేశాల మీద విధించిన సుంకాలకు వ్యతిరేకంగా ఆగస్టు 13న ఎస్కేయం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా పిలుపు ఇస్తున్నట్లు అఖిలభారత రైతుకూలీ సంఘం (%ూఅనిఎం%) తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నాడు మండలంలోని పాలేరులో బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వి కోటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల మీద అమెరికా దేశం ముఖ్యంగా భారతదేశం మీద 25 శాతం సుంకం విధించిందని దీనివలన మన దేశం లక్షల కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతాం అన్నారు. ముఖ్యంగా నూతనవ్యవసాయ మార్కెట్ విధానం వలన తమ పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో రద్దు చేసిన మూడు రకాల చట్టాలను వేరే రూపంలో తిరిగి అమలు చేస్తుందని ఇది అమలయితే రైతులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు.అందుకే ఆగస్టు 5 నుండి 13 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమెరికా దేశ అంతర్జాతీయ సు0ఖాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని పోరాటం ఆగస్టు 13న జరిగే ట్విట్ ఇండియా డే ను జయప్రదం చేయాలని తెలిపారు. ఇంకా ఏఐ కేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పది సంవత్సరాలు కాలంలో భారత దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని దీనికి వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు 13 నెలలు చేసిన ఆందోళనకు భయపడిన ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకుందని మళ్లీ తిరిగి దానినే వేరే రూపంలో ముందుకు తీసుకొస్తుందని దీనిని భారత దేశంలో రైతాంగం అర్థం చేసుకుందని దానికి వ్యతిరేకంగా పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏఐ కేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో యూరియా కొరత వలన రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్న పట్టించు కోవడంలేదని అసలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో ఎంత మంది



రైతులు ఎన్ని లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారని లెక్కలు వేయకుండా యూరియా కొరత సృష్టిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం వ్యవసాయాన్ని అంచినా చేసి తగిన విధంగా యూరియా కొరత లేకుండా అందించాలని కోరారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం ఎం ఎస్ పి కి చట్టబద్ధత కల్పించి రుణ విమోచన చట్టం చేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. అంతేకాకుండా టైగర్ జోన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది ప్రజలను ఖాళీలు చేయిస్తున్నాయి దీని వెంటనే ఆపాలని ఇంకా ఉపాధి హామీ పథకంలో సరైన ఏర్పాట్లు చేయకుండా పనిచేసిన వారికి నిధులు ఆలస్యం చేస్తున్నారని రోజుకు ఆరు వందల రూపాయల కూలీ గిట్టుబాటు అయ్యే విధంగా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు బ్యాంకు రుణాలు బేసరత్తుగా ఇవ్వాలని రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని ముఖ్యంగా కవులు రైతులని ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సాధారణ రైతులకు వర్తించే పథకాలు అన్నిటిని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గవిని ఐలయ్య. డేవిడ్ కుమార్. బజ్జూరి వెంకటరామిరెడ్డి .రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు ఐలయ్య. నందగిరి వెంకటేశ్వర్లు. తుపాకుల నాగేశ్వరావు. వేల్పూర్ భూమయ్య. గుజ్జు దేవేందర్. జీ సకురు. జడ సత్యనారాయణ. ఎస్.కె కాసిం. రాజేంద్రప్రసాద్ వై ప్రకాష్.కలకొండ సురేష్. యం గిరి. ఎస్ నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తల్లి పరిస్థితి విషమం

## - మనస్థాపంతో కుమారుడు ఆత్మహత్య.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

అనారోగ్యానికి గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న కన్నతల్లి పరిస్థితిని జీర్ణించుకోలేక కుమారుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. ఈ ఘటన పెనుబల్లి మండలం కొత్తకారయగూడెంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కూరపాటి రాజేష్ (22) తల్లి ఆరోగ్య పరిస్థితికి మనస్థాపంతో శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు రాజేష్ తల్లి క్యాన్సర్, కిడ్నీలు, గుండె సంబంధిత వ్యాధులతో గత నాలుగు నెలల నుండి హైదరాబాదులో చికిత్స పొందుతుంది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోనే ఉంటున్నారు. మృతుడు రాకేష్ గ్రామంలోనే ఉంటూ ఎలక్ట్రీషన్ గా పని చేసుకుంటూ అందిన చోటల్లా అప్పుచేసి తల్లి వైద్య ఖర్చులకు వినియోగించడంతో కుటుంబం అప్పుల పాలయ్యింది. అయినా తల్లి ఆరోగ్య పరిస్థితి మెరుగు పడకపోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లుగా తెలిపారు. వియ్యం బంజర పోలీసులు ఘటన స్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి సీతారాములు వీఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ ఐ కే. వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

# కలుపు కీటకాల నివారణకై రైతులకు అవగాహన



కల్లూరు ఆగస్ట్02(సూర్య న్యూస్): వరి సాగులో అధిక కలుపు కీటకాలు నివారణకై రైతులకు అవగాహన కల్పించిన సిన్ జింటా ఫెర్టిలైజర్ కంపెనీ ఫీల్డ్ మార్కెట్ మేనేజర్ ప్రశాంత్ అన్నారు శనివారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణ మాంగో గార్డెన్ లో చంద్రుపట్ల, లింగాల, విఎన్ తండా, రంగం బంజర్, పాయపూర్, గ్రామపంచాయతీ రైతులకు కలుపు నివారణ తెగులు నివారణకై అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు రైతులు వరి సాగులో వరి నాటు వేసిన ఐదు రోజుల నుండి పది రోజులలోపు కలుపు నివారణ మందు ఆర్టీసీ ఆ బలోరిక్ మరియు రిఫ్లెక్ట్ టాప్ గడ్డి మందులు స్ప్రే చేసినట్లయితే కలుపు నివారణకు చక్కటి మెరుగైన ఫలితం ఉంటుందని ఫీల్డ్ మేనేజర్ రోహిత్ రెడ్డి అన్నారు, రైతులు పలు అంశములపై అధికారుల సూచనల మేరకు పాటించాల్సిన పద్ధతులను వేయవలసిన దశల వారి మందులను వివరించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సిబ్బంది భాస్కర్, ముక్తేశ్వరరావు రైతులు కోమ్మినేని నాగేశ్వరరావు, వల్లభనేని రవి భూక్య నరసింహారావు మాలోతు సత్రియ తదితరులు పాల్గొన్నారు

# బనకచర్ల ప్రాజెక్టు పై బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాలి!

## -బిటిడిపి లిగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాలని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు అన్నారు .విలేకరులతో శనివారం మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్అయన కుమారుడు కేటిఆర్, అల్లుడు హరీశ్ రావులు బనకచెర్ల ప్రాజెక్టును ముందుపెట్టి ప్రాంతీయవి భేదాలుసృష్టించి తెలంగాణ లో తెలుగుదేశం ని ఎదగనీయకుండా చేయాలనే దురుద్దేశంతో పని కట్టుకుని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.బనకచర్ల ప్రాజేక్టు పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి తన నిర్ణయం వెల్లడించినకా ఎవరికిరావసిన వాట వారికి రానప్పుడు మాట్లాడాలి తప్ప పనికట్టుకోని ప్రతిరోజు చెప్పిన అంశం పైనే పలుమార్లు అబద్ధాలు ప్రచారం చెయ్యటం కేసిఆర్ కుటుంబానికి తగదని తెలిపారు. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్లకార్డులు పట్టుకొన్న జగన్ స్నేహితుడు అయ్యాడు,కెసీఆర్ కు టిక్కెట్ ఇచ్చి ఓట్లు వెసి గెలిపించిన తెలుగుదేశం పార్టీ శత్రువు అయిందని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాయలసీమను రత్నాల సీమను చెస్తానని,రెండు రాష్ట్రాలు కత్తులు దూయటం అవసరం లేదని,కరచాలనం కావాలని భేషజాలు కు పోకుండా పెద్దన్న పాత్ర పోషిస్తానని అప్పుడు ప్రగతి భవన్లో ఇరువురు ముఖ్యమంత్రులు కడికాలు పెట్టి నెడు ఎడమ కాలును చూపుతున్నారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న గోదావరి,క్రిష్ణా నదుల నుండి ప్రతి ఎటా దాదాపు 3000 టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతోందని,ఆనాడు రిడిజైనింగ్ పెరుతో ఇంజనీరు అవతారమెత్తిన కేసీఆర్ నేడు ప్రజలకు ఎమి సమాదానం చెపుతారని అన్నారు.అబివృద్ధిలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండాలని నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో తన ఆకాంక్ష ను వెల్లడించారు.తెలుగుదేశం పార్టీ ఎదిగితే తన పార్టీకి మనుగడ కష్టమని కేసీఆర్ ఓర్వలేక, చంద్రబాబు నాయుడిపైన,తెలుగు దేశం పార్టీ పైన ఆంధ్రపార్టీ అని చెబుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తన ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నారని ఘూటుగా విమర్శించారు.ఇలాంటి అనాలోచిత చర్యలను టిడిపి కార్యకర్తలు ఖండించాలని కోరారు.

# గంజాయి వద్దు బడి ముద్దు...

-బెట్టింగ్ యాప్స్ ,సోషల్ మీడియా, మాదక ద్రవ్యాలు గంజాయి, వంటివి అరికట్టాలి....
-ప్రముఖ న్యాయవాది మీసాల వెంకటేశ్వరరావు..
-ప్రభుత్వ పాఠశాలకు అనుబంధంగా ఇంటిగ్రేటెడ్ బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయాలి....
-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్...
-దేశ భవిష్యత్తు విద్యార్థుల మీదే ఆధారపడి ఉంది..




కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

జిల్లా పరిషత్ పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గంజాయి, బెట్టింగ్ యాప్స్, సోషల్ మీడియా, పై అవగాహన సెమినార్ జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సోషల్ మీడియా, బెట్టింగ్ యాప్, మాదకద్రవ్యాలు ఒక వ్యసనంగా మారుతున్నాయని, ఎంతోమంది తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, విద్యార్థులందరూ వీటి నుండి దూరంగా ఉండాలని అన్నారు, మద్యపానం ,డ్రగ్స్ , వంటివి మెదడుపై ప్రభావం చూపుతాయని, మంచి చెడు విచక్షణ కోల్పోయేలా చేస్తాయని, చివరికి ప్రాణాన్ని కూడా తీస్తాయని, ఎంతో విలువైన జీవితం వీటివలన నాశనం అవుతుందని అన్నారు, బెట్టింగ్ యాప్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని ,రమ్మీ, ఏవియేటర్, మరియు ఏ ఇతర బెట్టింగ్ గేమ్స్ ఆడడం నేరమని, మొదట వినోదాన్ని కలిగించినప్పటికీ, క్రమంగా వ్యసనంగా మారతాయని తెలిపారు, తెలియని లింక్స్ క్లిక్ చేయొద్దని ,తెలియకుండానే మన ఎకౌంట్లోని డబ్బులు సైబర్ నేరగాళ్లు తొంగిలిస్తారని విద్యార్థులు సోషల్ మీడియా అన్నోన్ లింక్స్ మాదకద్రవ్యాలు వంటి వాటిపై అవగాహనతో వాటికి దూరంగా ఉండాలని, అంతర్జాలాన్ని మంచి వైపే ఉపయోగించాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్,తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 500 పైగా విద్యార్థినిలు చదువుకుంటున్న వాళ్ళందరి సరిపడా హాస్టల్ సౌకర్యాలు లేవని విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న మండల కేంద్రంలో ఉన్న బాలికలు హాస్టల్ ఒకటే ఉండడం వుంది విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు సరిపోవడం లేదని పాఠశాల కు అనుబందంగా ఇంటిగ్రేటెడ్ బాలికలు హాస్టల్ ను ఏర్పాటు చేయాలని. అదేవిధంగా ఇప్పుడు సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ వినియోగం తీవ్ర సమస్యగా మారింది. ఈ రెండు అంశాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యహానితో పాటు కుటుంబ జీవితం దెబ్బతింటోంది. అదే విధంగా, బెట్టింగ్ యాప్స్ వలన ఆర్థిక నష్టం, మానసిక ఒత్తిడి, వ్యసనం పెరిగిపోతున్నాయి. సైబర్ క్రైమ్లు, మానసిక ఆందోళనలు మరియు వ్యసనాల నివారణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం బాధ్యతగా వ్యవహరించాలి. యువతకు అవగాహన కల్పించడమే మార్గం. ప్రతిఒక్కరూ "డ్రగ్స్ కి నో, డిజిటల్ వ్యసనాలకు బై" అనే నినాదంతో ముందుకు రావాలి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గాద వరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు జ్ఞానేశ్ ,ఆర్య, వేణు, విశ్వతేజ, అజయ్, రాము, మణికంఠ, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ యూరియా వద్దు నానో యూరియా ముద్దు

-. మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నగేష్.



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

ఖమ్మం రూరల్ మండలం లో గుదిమల్ల గ్రామంలో నానో యూరియా వాడకంపై డెమో చేసి చూపించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి నాగేష్ మాట్లాడుతూ నానో యూరియా పిచికారి చేయడం ద్వారా మొక్కలకు అవసరమయ్యే నత్రజని పోషకం నేరుగా ఆకుల ద్వారా అందజేయబడుతుంది. తద్వారా యూరియా ద్వారా మొక్కలకు అందించే నత్రజాని పోషకాలను నేరుగా అందజేయడం జరుగుతుంది. అధిక మోతంలో యూరియా వాడటం వలన క్రమేనా భూసారం తగ్గి, దిగుబడి తగ్గే అవకాశాలు ఉంటాయి. కావున నానో యూరియా రైతులు యూరియాకు ప్రత్యమయంగా వినియోగించాలని కోరడం జరిగింది. అర లీటర్ నానో యురియా ఒక ఎకరాకు సరిపోతుందని మొక్కజొన్న పంటల్లో రెండుసార్లు పిచ్చికారి శాఖ దశలో మరియు పుష్పించే సమయానికి ముందు ఒకసారి చేయడం ద్వారా మంచి ఒకసారి ఫలితాలు ఉంటాయని ఇఫ్కో ప్రతినిధి తెలియజేశారు. నానో యూరియా అర లీటర్ కొనుగోలు చేసిన రైతుకు సంకట హరణం బీమా పథకం కింద 10000 రూపాయలు బీమా కవరేజ్ కలదని కంపెనీ ప్రతినిధులు తెలియజేసినారు. గరిష్టంగా 200000 బీమా మొత్తం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

## తిరుమలాయపాలెం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏ పి ఎం కు సన్మానం



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండలం ఇందిరా క్రాంతి పథకం నూత నంగా బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కలకోటి సంపత్ కుమార్ కు శనివారం మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం కార్యాల యంలో వివోఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల ఆధ్వర్యంలో మండల వివోఏ లు ఏపీఎం కలకోటి సంపత్ కుమార్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివో ఏలు దాట్ల రాణి,ఆశ,ఉమా,రాంబాయి అరుణ వసంత జయ కళ్యాణి,నాగమణి , కరుణ శ్రీలత, రాములమ్మ, పాల్గొన్నారు

## తుమ్మలపల్లిలో తల్లిపాల వారోత్సవాలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలోని అంగనివాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవలను ఘనంగా నిర్వహించారు. నవజాత శిశువులకు తల్లి పాలు పట్టించడం శ్రేయస్కరమని తల్లి పాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. క్రమంలో సూపర్వైజర్ మల్లేశ్వరి, సెక్రటరీ కృష్ణ, ఏఎన్ఎం మంగతాయారు, నాగమణి, వర్కర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ పద్మావతి, తిరుపతమ్మ, ఆయా సుజాత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో బాలల వికాసానికి చెలిమి - అంకురం

– కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడిగా విద్యారంగంలో వినూత్న కార్యక్రమాలు




మధిర, సూర్య మేజర్ న్యూస్ :

విద్యారంగంలో వినూత్న సంస్కరణలకు రాష్ట్ర విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది విద్యార్థుల వికాసం కోసం రెండు కార్యక్రమాలు అమలు చేయనునుంది ఇంటర్ విద్యార్థులు స్టార్టప్లు తయారు చేసేందుకు బిజినెస్ ఇన్నోవేషన్ చాలెంజ్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నది. దీనికి 'అంకురం' పేరును అధికారులు ఖరారు చేశారు. పాఠశాల విద్యలోని 6,7 తరగతుల విద్యార్థుల కోసం హ్యాపీనెస్ కరికులాన్ని అమలు చేయనున్నది. దీనికి 'చెలిమి' పేరును ఖరారు చేశారు. ఈ విధంగా చెలిమి అంకురం అనే పేరుతో పాఠశాలలు, కళాశాలలలో కార్యక్రమాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా శ్రీకారం చుట్టనున్నాయి.

ఈ కార్యక్రమంలో భాగంగాజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి లో శనివారం చలిమి – అంకురం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎంసీ ఉమెన్స్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ అధికారి సంధీన్ కానిస్టేబుల్, సౌజన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిలో చిన్నారులకు ప్రేమ, వాత్సల్యంతో పాఠాలు బోధించేందుకు చెలిమి పేరుతో హ్యాపీనెస్ కరికులాన్ని పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తుందని బడుల్లో పాఠాలకు బదులుగా జాయ్ఫుల్ లర్నింగ్.. బ్యాగ్లెస్ డేకు ప్రాధాన్యం ఇవ్వడం. కథలు, కృత్యాలు, నృత్యాలు, ఆటలు, పాటలతో పాఠాలు బోధిస్తూ వారి వికాసానికి దోహదపడాలన్నారు. పిల్లలకు ఉపాధ్యాయులకు మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడం ద్వారా వారి మధ్య ఆత్మీయ వాతావరణం ఏర్పడి తద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కునేందుకు మానసికంగా వారు సంసిద్ధులను అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ వేమిరెడ్డి నాగలక్ష్మి ,మహిళా ఉపాధ్యాయులు సంధ్యాలక్ష్మి, శ్రీదేవి, శైలజ, జ్యోతిర్మయి, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యుత్ సేవా కేంద్రం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండల కేంద్రంలోని విద్యుత్ సేవా కేంద్రం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ వైరా ఏడి పోతగాని కిరణ్ కుమార్ వైఖరికి నిరసనగా గోవిందాపురం ఎల్ గ్రామస్తులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాదినేని వీరభద్రరావు, వేడునూతల లక్ష్మణరావు మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం రైస్ మిల్లు, స్థానికుల కోసం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయగా ఆ దిమ్మె శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యుత్ అధికారులు పది రోజుల క్రితం పునర్నిర్మించినట్లు తెలిపారు. అయితే కొత్తగా నిర్మించిన దిమ్మెను తొలగించి రోడ్డు పక్కన మరో స్థలంలో ట్రాన్స్ఫార్మర్ కోసం దిమ్మె నిర్మించాలని కాంగ్రెస్ నాయకుడు ఉమ్మనేని బాబు సూచించడం దారుణమన్నారు. ఆయన సూచనకు విద్యుత్ అధికా రులు సరేననడం దారుణమన్నారు. ఆయన చెప్పిన విధంగా దిమ్మె ఏర్పాటు చేస్తే విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కావునా విద్యుత్ శాఖ వారు నిర్మించిన దిమ్మెపైనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సునీత, నల్లమోతు వాణి, కొమ్ము కమలమ్మ, గద్దం విజయ, చింతలచెరువు మంగమ్మ, గోళ్ల అచ్చమ్మ, నల్లమోతు వెంకట నరసమ్మ, ద్రోనోజుల వెంకటలక్ష్మి, తమ్మారపు లక్ష్మణరావు, కారంగుల చంద్రయ్య, పసుపులేటి నరేశ్, శ్రీనివాసరావు, కళ్యాణపు బుచ్చయ్య, కోట కాటయ్య, పుచ్చకాయల వలరాజు పాల్గొన్నారు.

# సేవలు తో పాటు, ప్రజా ఉద్యమాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే

## – నున్నా నాగేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రజలకు ఉచితంగా సేవలు అందించడంతో పాటు ప్రజా ఉద్యమాలు కూడా చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అని %ఎజూఎ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు. %జజూఎ% పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, మరియు %ఎజన% ఆధ్వర్యంలో జరిగే ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ లో భాగంగా శనివారం మంచికంటి పంక్షన్ హాల్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ప్రతి నెలా తప్పకుండా గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని %జూవీ% పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు.మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో వైద్య సేవలు అందించడం కోసం తగిన ప్రయత్నాలు నడుస్తున్నాయి అని, ఈ నేపథ్యంలో ఈ ఉచిత క్యాంపు నిర్వహణ మరింతగా మెరుగు పరచడానికి వైరా రోడ్ లో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఇక్కడ అన్ని రకాల జనరిక్ మందులు తక్కువ ధరలో వస్తాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి, ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు %ŦF% నరేష్ , పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, ప్రముఖ డాక్టర్లు నియాజ్ , షమా ఫిర్ దౌస్ , రాకేష్, సి.భారవి, కొల్లి.అనుదీప్, పి సుబ్బారావు, జి రాజేష్ , వెంకట్ రెడ్డి, బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాసరావు, బోడపట్ల.సుదర్శన్ ,పి సుబ్బారావు, రామారావు, పి.వాసు, అఫ్జల్, జె వెంకన్న బాబు, %ఎష్ట్ర% భద్రం, మల్లికార్జున్ రెడ్డి, పి.నాగేశ్వరరావు , వెంకటేశ్వర్లు, పి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

## –తిరుమలాయపాలెం మండల ఎస్ఐ జగదీష్, ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ శ్రీ నరసింహారెడ్డి.



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సత్ప్రవర్తన ద్వారా బంగారు భవిష్యత్తు అనే అంశంపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐ జగదీష్, ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ శ్రీ నరసింహారెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో ఎస్ఐ కూచుపూడి జగదీష్ మాట్లాడుతూవిద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఆరోగ్యం సమపాలలో చూసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చిన్నవయసులోనే చెడు వ్యసనాలకు లోనవడం వల్ల వారి బంగారు భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని, వారి తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకు శ్రమలకు ఓర్చి, తమ పిల్లలను ఉన్నత స్థాయిలో చూడాలని ఆకాంక్షిస్తున్నారని, వారి కలలు మేరకు మీరందరూ చదివి చక్కటి ఆఫీసర్లుగా స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ నరసింహారెడ్డి మాట్లాడుతూ, స్టేషన్ నుండి పాఠశాల రెండు నిమిషాల ప్రయాణ వ్యవధిలో ఉన్నదని పాఠశాల వెలుపల అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని ఆకతాయిలను గుర్తిస్తున్నామని, దుండగులు ఆకతాయిల భరతం పడతామని వారిని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఏవి నాగేశ్వరరావు గారు మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల అనే సేఫ్ జోన్ లో ఉన్నారని ఈ పరిస్థితి దాటితే ఎలాంటి చిన్న తప్పునైనా బయట సమాజం ఉపేక్షించదని, తద్వారా వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని హెచ్చరించారు. విద్యార్థినీ విద్యార్థులకు సమాజంలో అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకొని ఎదిగి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగా ప్రసాద్, ప్రసాద్, రఘు బాబు, శ్యామ్ కుమార్ ,నరేందర్, హనుమంతు, గోపమ్మ ,శేషఫని, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# హన్విత్ రామ్ ల మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న

## –పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రానికి చెందిన పేరాల సత్యనారాయణ (గాంధీ) మనవడు నాగులవంచ ప్రకాష్ రావు– లక్ష్మీనిఖిల దంపతుల కుమారుడు హన్విత్ రామ్ ల మొదటి పుట్టినరోజు వేడుకలో పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారిని ఆయుషు,ఆరోగ్యంతో దేవుడు ఉంచాలని ఉండాలని దీవించారు.ఈ వేడుకలో మండల బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ పీహెచ్సీ,ని జిల్లా క్షయ నివారణ అధికారి డా. వరికుటి సుబ్బారావు ఆకస్మిక తనిఖీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్షయ నివారణ అధికారి డా. వరికుటి సుబ్బారావు శనివారం తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ పీహెచ్‌సీ, చంద్రూతాండా గ్రామాల్లో ఇటీవల డెంగ్యూ బారిన పడి కోలుకున్న బాధితులను వారి నివాసాలలో సందర్శించి పరామర్శించారు.ఈ సందర్శనలో ఆయనతో పాటు సుబ్లేడ్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా. బి. వసుంధర పాల్గొన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో శానిటేషన్ పరిస్థితులు, దోమల నియంత్రణకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. ప్రజల్లో అవగాహన పెంచేలా వైద్య సిబ్బంది మరింత చురుగ్గా పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా డా. సుబ్బారావు పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న డెంగ్యూ టెస్ట్‌లపై సమీక్ష జరిపారు. వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి హాజరు పట్టికలు, ట్రీట్మెంట్ రికార్డులను తనిఖీ చేశారు. అన్ని వివరాలు సమయానికి నమోదు కావాలని, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణలో అశ్రద్ధకు తావు ఉండదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలని ఖమ్మం నగర ప్రజలకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ పిలుపు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిరోజూ ఉదయం ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలని ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఈరోజు శనివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు సీనియర్ నడక సాదకులు వాకింగ్, వ్యాయామం, ఓపెన్ జిమ్ లాంటి ఆసనాలు ముగించుకుని అందరూ కలసి ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అనారోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అనారోగ్య సమస్యల పరిష్కారానికి లక్షల రూపాయలు వెచ్చించి వైద్య శాలల చుట్టూ తిరుగుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అనారోగ్య సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం నడక వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని సీనియర్ నడక సాదకులు చెబుతున్నారు. కరోనా వచ్చిన దగ్గర నుండి అనేక మంది గుండె పోటు లాంటి వ్యాధి భారీన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అదేవిధంగా ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి నిండు నూరేళ్ళు జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి వారు సైతం చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మోగా, వాకింగ్, జిమ్ లాంటివి చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని ప్రతి ఒక్కరు ఉదయం కష్టం అనుకోకుండా పైన తెలిపిన విధంగా పాటించాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఖమ్మం నగర ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, గంగవరపు వీరభద్రం,మెడికల్ వెంకట్, గాదె లక్ష్మినారాయణ, పాటి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, తమ్మినేని రంగారావు, వెంకటనారాయణ, నెల్లూరి అత్యుతరావు, గోళ్ళ రాంబాబు, తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–మండలపరిధిలోని ములుగు గూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుక్యాంప్ కు చెందిన సందీప్ దార ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు బ్యాగులు వితరణ చేశాడని, ఇతను వృత్తి రీత్యా హైద్రాబాద్ లో జాబ్ చేస్తూ నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో ముందు ఉంటాడని తెలిపారు. ప్రతి ఒక్కరు సందీప్ ను ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, ఉపాధ్యాయులు వెంకటమ్మ, బాలు గ్రామస్తులు నరేష్, లక్ష్మణ్, చంటి, వరప్రసాద్ దాత సందీప్ స్నేహితులు, సిఆర్పి రవీందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాని ఘనంగా నిర్వహించుకోవాలి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 9వ తారీఖున ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పూనెం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా వెంకటేశ్వర్లు,జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా ఎర్రయ్య, గుండాల మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న జరగబోయే ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, పార్టీలకు అతీతంగా ఆదివాసీ నాయకులు, మేధావులు, వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఆశ వర్కర్స్, అంగనివాడి టీచర్స్, రైతులు,యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ మండల కార్యదర్శి మోకాళ్ళ మహేందర్, మండల కోశాధికారి జవ్వాజి జోషి పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటుతాం






### మాట నిలబెట్టుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్
### తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో రాకెట్ల దూసుకుపోతుంది
### అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందజేస్తాం
### నూతన రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజల అవసరాలను గుర్తించి, వాటి కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆది నారాయణ అన్నారు. శనివారం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారులకు ఆయన చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేశారు. అలాగే కొత్తగా అర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చి వారికి కూడా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, పథకాలను ప్రజల చెంతకు చేర్చే పనిలో నిరంతరం ఉన్నది. మాట నిలబెట్టుకున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే," అని పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ఇటీవల రైతుల ఆశాజ్యోతి అయిన రైతు భరోసా ద్వారా వారి అకౌంట్లో మొదటి దఫా ఎకరానికి 6000 చొప్పున ఖరీఫ్ సీజన్లో అందించామని, మహిళలకు రాష్ట్ర మొత్తం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు, రూ 500 లకే గ్యాస్ కంపెనీ లాంటి పథకాలతో ప్రతిపక్షాలు సైతం ముక్కున వేలు వేసుకునేలా ప్రజల చెంతకు అందిస్తూ రానున్న స్థానిక ఎన్నికలకు సగర్వంగా వెళ్ళనున్నామని తెలిపారు. చంద్రుగొండ మండలానికి ఇప్పటివరకు అన్ని రకాల పథకాలు తో పాటు అభివృద్ధి పథకాలకు సుమారు రూ 123 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ప్రజలను మెప్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం రాకెట్లా అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి బోజ్యానాయక్ నల్లమోతు వెంకటరమణ అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్ష్ జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ పొన్నెబోయిన బిక్షమయ్య గుగులోతు బాబు సారేపల్లి శేఖర్ సయ్యద్ రసూల్ లంకా విజయలక్ష్మి సంక శంకర్ వసీం పాషా బడుగు కృష్ణవేణి బడుగు శంకర్ సయ్యద్ అన్వర్ బషీర్ కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ జయంతిని ఇల్లందు ఏరియాలో నిర్వహించాలి

### జీఎంకు వినతిపత్రం అందజేసిన సింగరేణి బిసి, ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఇల్లందు ఏరియాలో నిర్వహించాలని కోరుతూ లైజనింగ్ ఆఫీసర్ నాగశేషు ఆదేశాల మేరకు బీసీ అండ్ ఒబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇల్లందు జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకి శనివారం మెమోరాండం అందజేసారు. ఈ సందర్భంగా సింగరేణి బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా ప్రెసిడెంట్ పులి పూర్ణచందర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వ ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వేడుకలను రాష్ట్రఉత్సవంగా జరుపుకునేందుకు సింగరేణి కాలరీస్ ఒక సర్క్యులర్ జారీ చేసిందని అన్నారు. కావున ఇల్లందు ఏరియాలో కూడా ఉత్సవాలు ఘనంగా జరపాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారి రామ్మూర్తి, వీటీసీ మేనేజర్ మహేష్, యాదగిరి, బి.కోటసాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు, ప్రజల మనిషి మేదరమెట్ల



### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** రైతు బాంధవులు, ప్రజల మనిషి మేదరమెట్ల అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కేటిపిఎస్ రిటైర్డ్ ఏడిఈ మేదరమెట్ల వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి సీతారాంపట్నం లోని ఆయన స్వగృహంలో ఫ్లెక్సీ కి కొత్వాలతో పాటు సుజాత నగర్ మండల కాంగ్రెస్ నాయకులు పలువురు నివాళిలర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని ప్రజలకు, రైతులకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి మేదరమెట్ల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల కుమారుడు మేదరమెట్ల రాకేష్, సోదరుడు మేదరమెట్ల కృష్ణ, కుటుంబ సభ్యులు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సుజాత నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు సామినేని రామారావు, చిమటా నాగేశ్వరరావు, నామా నవీన్, నామా పండు పాల్గొన్నారు.

# వెంగళరావు సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ మరమ్మతులు చేయండి

**చంద్రుగొండ ,సూర్య(మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండలం సీతయ్య గూడెం వెంగళరావు సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ తెగిపోవడంతో రైతులకు ఇబ్బంది పడుతున్నారని తెదాప మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆదినారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడమ కాలువను మరమ్మతులు పూర్తి చేసి దామరచర్ల అయ్యన్నపాలెం ఇమ్మడి రామయ్య బంజర చంద్రుగొండ గ్రామాల రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిలారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –మండల పరిధిలోని రాయపాడు గ్రామానికి చెందిన మడకం పొజ్జి అనే మహిళ శనివారం ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. వైద్యాధికారి సంఘమిత్ర తెలిపిన వివరాల ప్రకారం... పొజ్జి తన భర్తతో శుక్రవారం రాత్రి గొడవ పడి క్షణికావేశంలో పురుగుల మందు తాగింది. విషయం ఆలస్యంగా తెలుసుకున్న కుటుంబ సభ్యులు శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఆమెను తరలించారు.

# ఎమ్మెల్సీ కవిత దీక్షలను జయప్రదం చేయాలి- తెలంగాణ జాగృతి



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధ హక్కులు కల్పించే వరకు తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని ఇల్లెందు నియోజకవర్గ జాగృతి అధ్యక్షులు మాలోత్ రాజేందర్ నాయక్, విద్యార్థి భాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్ అన్నారు. శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్లు ఆమోదం కోసం హైదరాబాద్లో ఈనెల 4,5,6,7 తేదీలలో జరిగే జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవితక్క నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని గత సంవత్సర కాలంగా కవితక్క జాగృతి సంస్థ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని అన్నారు. కవితక్క పోరాట ఫలితంగా హడావుడిగా క్యాబినెట్లో ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని అన్నారు. రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. హైదరాబాదులో కవితక్క నిరాహార దీక్షను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాగృతి మండల కన్వీనర్ ఆమేడ రేణుక, నాగ భూషణం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లాలు నాయక్,అరవింద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన అన్నారు. శనివారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి ల్యాబ్ లో చేస్తున్న రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. జ్వరం లక్షణాలు ఉన్న వారికి డెంగ్యూ, మలేరియా నిర్ధారణ కొరకు త్వరితగతిన ఫలితం తేలే ఆర్డిటి పరీక్షలు నిర్వహించి ఎలీసా పరీక్ష నిర్ధారణ కొరకు తెలంగాణ హబ్ పరీక్షా కేంద్రానికి రక్త నమోనాలను పంపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఈ సీజన్ లో వచ్చే వ్యాధులపై బాగా దృష్టి పెట్టాలని అలాగే దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై, దోమలు పుట్టకుండా , పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి అవసరమైన రక్షణ చర్యలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం , మంగళవారం డ్రై డే విధిగా నిర్వహించాలని, జ్వర పీడితులను గుర్తించడానికి ప్రతి నెల 7వ తారీకు నుండి 17వ తారీకు వరకు గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని, గత సంవత్సరం డెంగ్యూ, మలేరియా నమోదైన హై రిస్క్ గ్రామాలలో ప్రత్యేక సర్వే చేసి అనుమానితుల్ని గుర్తించి తగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించాలని పారామెడికల్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య సిబ్బంది సహకారం తీసుకొని గ్రామాలలో చెత్తాచెదారం నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని డాక్టర్ స్పందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, స్టాఫ్ నర్స్ జగదాంబ, సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్ , ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఫార్మసిస్ట్ కిరణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూపర్వైజర్ కే అనురాధ అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు బిడ్డకు తాగించకూడదని ఆమె అన్నారు. మండలంలోని కుంటాల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. చిన్నారులకు డబ్బా, పాల ప్యాకెట్ల పాలు పట్టించొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడి టీచర్స్ శకుంతల, అనసూర్య, ఆశ వర్కర్స్ లక్ష్మి, సులోచన తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ తెలిపారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా ధరావత్ భావుసింగ్, కానుగుల వెంకన్న, ఉపాధ్యక్షులుగా బండారి మధు, మెండు వినోదు, సహాయ కార్యదర్శులుగా వెనక సత్యనారాయణ, ఆత్మకూరి శ్రీనివాస్, కోశాధికారిగా బండారి శ్రీనులతోపాటు 17 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కమిటీ సభ్యులతో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ పాల్గొన్నట్టు తెలిపారు.

# సింగరేణిలో మహిళా సాధికారతకు గౌరవప్రదమైన ప్రాధాన్యం ఇవ్వాలి





### మహిళా ఉద్యోగుల భద్రతకు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలి

### సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో మహిళా సాధికారతకు గౌరవప్రదమైన ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళా ఉద్యోగుల భద్రతకు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కోరింది. శనివారం కార్పొరేట్ ఏరియాలోని వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో రాజేష్ (పిట్ సెక్రటరీ) అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పి. మాధవ నాయక్, ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు, టీఎస్. పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు, బి. రామ్ సింగ్, యూనియన్ ఉపాధ్యక్షులు, జీవి కృష్ణారెడ్డి కార్పొరేట్ ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పి.మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణిలో మహిళా సాధికారతను వాస్తవికంగా ప్రోత్సహించాలంటే, మహిళా ఉద్యోగుల భద్రత, సౌకర్యాలు, గౌరవంతో కూడిన పని వాతావరణం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాజమాన్యం తక్షణమే దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు: బొగ్గు గనులలో,ఇతర శాఖలలో పని చేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని,పరిశుభ్రమైన, సురక్షితమైన మహిళా వాష్‌రూములు అన్ని బొగ్గు గనుల్లో, డిపార్ట్మెంట్ల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సదుపాయం మహిళలు పనిచేసే ప్రతి విభాగంలో సులభంగా పొందగలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు.మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణ కోసం పని ప్రదేశాల దగ్గర లేదా దగ్గరలో డే కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ చట్టమైన “మెటర్నిటీ బెనిఫిట్ (అమెండ్మెంట్) ఏసిటి 2017” ప్రకారం 50 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రతి సంస్థలో క్రచ్ ఏర్పాటు చేయడం తప్పనిసరన్నారు.మహిళా భద్రత కోసం ప్రత్యేక మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి, లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 ప్రకారం చర్యలు తీసుకోవాలని, సంస్కరణాత్మక అవగాహన కార్యక్రమాలు, మహిళా హక్కులు, లైంగిక వేధింపుల నిరోధంపై ఉద్యోగులందరికీ అవగాహన కల్పించే శిక్షణలు నిరంతరం నిర్వహించాలని కోరారు.సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు గౌరవంగా, సమాన హక్కులతో పని చేసే వాతావరణాన్ని కల్పించాల్సిన పూర్తి బాధ్యత యాజమాన్యం మీద ఉందని స్పష్టం చేశారు.సమాన అవకాశాలు,సమాన గౌరవం” అనే నినాదంతో సంస్థ ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మొగిలి పాక రవి, సంగం చందర్, రాజమౌళి, ఇసాక్, శ్యాంలాల్,ఇనుపనూరి నాగేశ్వరరావు, రాకేశ్, భీమా తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ. 3 వ పట్టణ మహా సభ



**కొతగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోకి శేషగిరి భవనంలో ఆదివారం భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ) కొత్తగూడెం పట్టణ 3వ మహాసభ జరుగుతుందని పట్టణ సహాయ కార్యదర్శి మేదరబస్తి జోన్ ఇంచార్జ్ మాచర్ల శ్రీనివాస్ శనివారం తెలియచేసారు.ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాలు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భం గా మేదర్బస్తి జోన్ నందు మహిళా నాయకులు, మహిళాను ఆహ్వానిస్తూ సభను జయ ప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య డివిజన్ వారి కార్యదర్శిలు బత్తుల నాగరాజు, గుమ్మడేలి దుర్గ, ధనరాజు, ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ సత్య నారాయణచారి, పోతు పురుషోత్తం, పట్టణ నాయకులు ఎస్.డి.కైసర్,పైడిపల్లి లక్ష్మి,షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహాసభను జయప్రదం చేయండి

### మహాలక్ష్మి పథకం తక్షణమే అమలు చేయాలి

### మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** మహిళా సమస్యల సాధన కోసం ,మహిళా సాధికారతే లక్ష్యంగా ఉద్యమాల రూపకల్పనకు ఆదివారం జరిగే మహిళా భారత మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు )కొత్తగూడెం 3వ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, పదో వార్డు మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ పిలుపునిచ్చారు. శనివారం లక్ష్మీ టాకీస్ ఏరియా వన్ లో జరిగిన మహిళ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు అనేక రంగాల్లో పురుషులతోపాటు సమాన విధులు నిర్వహిస్తున్నప్పటికీ మహిళలపై వివక్షత కొనసాగుతుందని అలాగే మహిళలపై రోజురోజుకు హింసలు పెరుగుతున్నాయని, వీటి నుండి మహిళల రక్షణ కోసం మహిళలందరూ తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల నాడు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణి రూ 2500 లు ఇస్తానన్న వాగ్దానాన్ని తక్షణమే అమలుపర్చి మహిళల ఆశీర్వాదాన్ని ప్రజా ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే వృద్ధులు, వికలాంగులు, వితంతుల కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, అలాగే పెంచుతానని హామీ ఇచ్చిన పెన్షన్లు తక్షణమే పెంచి అమలుపరచాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నేడు జరిగే మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు 3వ పట్టణ మహాసభలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పట్టణ మహాసభను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో లక్ష్మీ టాకీస్ ఏరియా వన్ సిపిఐ శాఖ కార్యదర్శి ముద్దం మార్తమ్మ, మహిళా కార్యదర్శి తమ్మ దుర్గ, బి పద్మ, రావి చెట్టు పద్మ ,నూరి, తేలగరి మాణిక్యమని, కత్తుల ప్రేమ వాని, భానోత్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌పై ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన సిపిఎం

### దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలి

### విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)**– ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పాకిస్తాన్ యుద్ధ విరమణ విషయంలో పదేపదే యుద్ధం నేనే ఆపేసంటున్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జిల్లా వర్క్ షాప్ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పాకిస్తాన్ యుద్ధం తానే ఆపేనని పదేపదే చెబుతున్నప్పటికీ అది అబద్ధమని రెండు దేశాల మధ్య సమస్యను తామే పరిష్కరించుకుంటామని అమెరికా జోక్యం తగదని చెప్పడానికి ప్రధాని మోడీకి నోరు రావట్లేదని ఆయన ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు కూడా ట్రంప్ జోక్యం ఉందా లేదా అనే ప్రశ్నకు మోడీ సమాధానం చెప్పకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. ఇటీవల భారత్ పై సుంకాలు విధిస్తామని చెప్పినప్పటికీ అమెరికా విషయంలో నోరు మెదపడం లేదని మరోవైపు బ్రిటన్ కూడా వాణిజ్య ఒప్పందం పేరుతో సుంకాలు విధిస్తుంటే మాట్లాడడం లేదని ఆరోపించారు. భారత వ్యవసాయ రంగాన్ని అమెరికాకు అప్పచెప్పే చీకటి ఒప్పందానికి మోడీ ట్రంప్ తో స్నేహబంధం కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. మైనార్టీల మీద కక్ష సాధింపుకే బీహార్ లో ఓటర్ల రివిజన్ ప్రక్రియ ముందుకు తీసుకొచ్చారని కేవలం ఇది ఓటర్ల రివిజన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనను పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. పహల్గాం దాడులను బిజెపి రాజకీయాల కోసం వాడుకుందనీ, దేశంలో ప్రతి అంశాన్ని మతకోణంలో చూస్తున్నారని ప్రజల మధ్య మత వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఆపరేషన్ సింధూర్ పై గురించి మోడీ దగ్గర సమాధానం లేదనీ, పార్లమెంట్లో చర్చ జరగాలని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి లబ్ధిదారులకు చేరట్లేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందడం లేదనీ రాజకీయ పార్టీ నాయకులు చెప్పినవారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సరైనది కాదనీ అన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భద్రాద్రి రాముడి పై వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్మిస్తే భద్రాచలం మునగాక తప్పదనీ, దీని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పోలవరం ఇపుడున్న డిజైన్ ప్రకారం పూర్తి చేస్తే భద్రాది రాముని గుడి కూడా మునుగుతుందని దీనిపై బీజేపీ నాయకులు స్పందించాలని హితవు పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు ప్రాజెక్టులను శంకుస్థాపనలు పేరుతో చేసినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చుక్క నీరు రాకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు . సీతారామ ప్రాజెక్టు పనులకు అరవై కోట్ల నిధులు కేటాయించి కేనాల్ నిర్మించినప్పటికీ నీరు పారడం లేదనీ, రూ 13 వేల కోట్ల బడ్జెట్ ను రూ 19 వేల కోట్లకు పెంచి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందనీ, బడ్జెట్ పెరుగుతుంది తప్ప పనుల్లో ఎలాంటి అభివృద్ధి లేదని ఆరోపించారు. పూర్తి స్థాయిలో ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేసి భద్రాద్రి జిల్లాకు నీళ్ల ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. లేకుంటే ఉమ్మడి జిల్లాతో పాటు,మహబూబాబాద్ జిల్లా ప్రజలను చైతన్యం చేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం స్థానిక సమస్యలపై వారం రోజులపాటు జిల్లాలో సిపిఎం నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రల వివరాలను సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, ఎం జ్యోతి, అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు , తదితరులు పాల్గొన్నారు.

# మేధర బస్తి 9వ అంగన్ వాడిలో తల్లిపాల వారోత్సవాలు



**కొతగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)** – తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం న్యూ గొల్లగూడెం సెక్టార్ మేధర బస్తి 9వ అంగన్ వాడి సెంటర్‌లో ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత తల్లి పాలు పట్టడంలో మెలకువలు గురించి తల్లులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజిని, అంగన్వాడీ టీచర్స్ పి.సత్యవతి ఎస్.లక్ష్మి, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన విద్యార్థిని, విద్యార్థులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)**– నూతనంగా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన వీరబాబు ని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థానాలు పొందాలని కష్టపడి చదివితే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని తెలిపారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగులుగా ఇక్కడి నుంచి వెళ్లాలని వారికి ఎటువంటి అవసరాలు ఉన్న తక్షణమే చర్య తీసుకుని తగిన ఏర్పాట్లు చేసి తన వంతు బాధ్యతను నిర్వహించి అన్ని సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండలపరిధిలోకి గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబల శివ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇంచార్జ్ రామ్ లక్ష్మణ్, నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా పరిజ్ఞానాన్ని అందించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి ఇటీవల నియమితులైన సోషల్ మీడియా ఇన్‌చార్జులకు సమాజంలో జరుగుతున్న టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా ఉండాలన్నారు పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలా డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు. యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జ్ లు తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆహేలే ఖురేషి కమిటీ ఆధ్వర్యంలో సాబీర్ పాషాకు ఘన సన్మానం



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)**– సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మూడోసారి సాబీర్ పాషా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆహేలే ఖురేషీ సొసైటీ కమిటీ అధ్యక్షులు జాఫర్ ఖురేషీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓల్డ్ డిపో కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖురేషి సొసైటీ కొత్తగూడెంలో కమేల, ఖురేషి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయిమ్ ఖురేషి, అమీర్ ఖాద్రి, మొహమ్మద్ హుస్సేన్, రుక్కుముద్దీన్, మొహమ్మద్ సిరాజ్, ఖాసిం,ఎండి నసురు, గౌస్, ఫయాజ్, సుకూర్,నజీర్, ముఖీమ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫాం పంపిణీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి కొత్తగూడెం కార్పొరేటర్ పరిధిలో సివిల్ డిపార్ట్మెంట్ హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను కాంట్రాక్టర్ మరియు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ నాయకులు పంపిణీ చేశారు. శనివారం నాడు పాత ప్రాజెక్టు ప్లానింగ్ ఆఫీస్ వద్ద సివిల్ డిపార్ట్మెంట్ పరిధిలో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సివిల్ కాంట్రాక్టర్ మారుతి శ్రీనివాస్, ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, నాయకులు ఈ ప్రవీణ్ లా చేతుల మీదుగా కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను ఇచ్చినందుకు కృతజ్ఞత లు తెలియజేశారు. పర్మినెంట్ కార్మికులతో పాటుగా సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మరియు పర్మినెంట్ కార్మికులకు వ్యత్యాసం లేకుండా యూనిఫామ్స్ ఇచ్చినప్పటికీ సౌకర్యాలను కూడా అదే విధంగా కల్పించాలని కోరారు. యూనిఫామ్ అనేది ఇది నిర్వహణకు మంచి గుర్తింపును తీసుకువస్తుందని ప్రతి కాంట్రాక్టు కార్మికుడు యూనిఫామ్ ను గౌరవప్రదంగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కే సుజాత, అశోక్, నరసింహ, వినోద, అనసూర్య,శాంత, ఆంజనేయులు,ఆర్ పద్మ, లక్ష్మి, కిరణ్, శంకర్, శేఖర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ వ్యతిరేక తీర్పుకు మాలమహానాడు నిరసన..



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**– ఆగస్టు 1 ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా బిజెపి డైరెక్షన్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా స్టేట్ కమిటీ పిలుపుమేరకు మాల మహానాడు అశ్వారావుపేట నియోజకవర్గం అధ్యక్షులు బొజ్జ రమేష్ నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలోమాల మహానాడు అంబేద్కర్ యూత్ సభ్యులు కొండా శ్రీను, ఇంజవరపు పండు, బొజ్జ గాంధీ, పసుపులేటి అరవింద్, లింగాల బాలకృష్ణ, పొక్కిలి ఉపేంద్ర, పసుపులేటి బాబు, కొండ చందు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 3, ఆగస్టు, 2025

# ఢిల్లీ వేదికగా బీసీ గళాన్ని వినిపిద్దాం : ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నరసింహారావు

### 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా కాంగ్రెస్,ఇండియా కూటమి పోరాటం

### కేంద్ర ప్రభుత్వంపై న్యాయ పోరాటానికి బీసీ ప్రజలు తరలిరండి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** ఢిల్లీ వేదికగా బీసీ ప్రజా గళాన్ని వినిపించేందుకు ఈ నెల 5,6,7 తేదీల్లో కాంగ్రెస్ ఇండియా కూటమి నాయకులు చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బీసీ ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే మొదటిసారిగా కులగణన నిర్వహించి పూర్తి చేయడం జరిగిందని,రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కుల గణన ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా బీసీ ప్రజలు సామాజిక,ఆర్థిక,రాజకీయ వెనుకబాటుతొ ఉన్నారని గుర్తించడం జరిగిందని తెలిపారు.బిసి జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా,ఉపాధి అవకాశాలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రెండు బిల్లులను అసెంబ్లీ తీర్మానంలొ ఆమోదించిన అనంతరం గవర్నర్ కు పంపడం జరిగిందని,గవర్నర్ రెండు బిల్లులను ఆమోదించిన పిదప రాష్ట్రపతి కి పంపడం జరిగిందని నరసింహారావు పేర్కొన్నారు.బీసీ ప్రజల రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు రాష్ట్రపతి వద్ద ఆమోదము కొరకు ఉన్నందున తెలంగాణ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు, పిసిసి అధ్యక్షులు,లోకసభ, రాజ్యసభ సభ్యులు,ప్రతిపక్ష నాయకులంతా ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే అంశంలో భాగంగా ఈ నెల 5,6,7 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలు కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో బిసి వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులు,తెలంగాణలోని వివిధ పార్టీల నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్ లు ఢిల్లీ వెళ్లెందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి బీసీ మేధావులు, విద్యార్థి,ఉద్యోగ,కుల సంఘాల ప్రజలు భారీ సంఖ్యలో ఢిల్లీ తరలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు జరుగుతున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ ఎస్పీ నరేందర్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి స్థానిక పోలీస్ స్టేషన్ కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ ఓ ఎస్ డి ఆపరేషన్స్ గోపతి నరేందర్ ఆకస్మికంగా సందర్శించారు.తదనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో గ్రామాలలో విస్తృతంగా పర్యటించాలని, డైలీ వెహికల్ చెకింగ్ పెట్టాలని గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూత నాగమణి

### ఫోన్‌లో పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** సత్తుపల్లి ప్రైవేట్ హాస్పిటల్లో కొద్దిరోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూత నాగమణి ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకట రమణ శనివారం పరామర్శించారు. ఈ క్రమంలో నాగమణి ఆరోగ్యం విషయం పార్టీ పెద్దలు తన్నీరు హరీష్ రావు కి ఫోన్ లో చెప్పటం జరిగింది. వారు వెంటనే కాల్ చేసి నాగమణి తో మాట్లాడి ఆరోగ్యం గురించి అడిగి హైదరాబాద్ కు రండి మంచి హాస్పిటల్ ల్లో వైద్యం చేపిస్తాను అని తెలిపారు.ఈ సందర్భంలో నాగమణి తనదొక కోరిక అని తెలంగాణ ఉద్యమ బిడ్డలకు పార్టీ తరుపున ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అదుకోవాలని కెసిఆర్ కి చెప్పాలని కోరారు. తరువాత డాక్టర్ కొప్పుల తులసి తో మాట్లాడి ఆరోగ్యం గురించి పూర్తి వివరాలు అడిగి, మెరుగైన వైద్యం అందించాలని, కొంచెం పర్సనల్ గా కేర్ తీసుకోమని డాక్టర్ కి హరీష్ రావుని కోరారు. పరామర్శించిన వారిలో రైతు బంధు మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, మండల కార్యదర్శి దొడ్డా రమేష్,పార్టీ ఉద్యమ నాయకులు మందడపు శంకర్, డోకూపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, రచూరి రామకృష్ణ ఉన్నారు.

# నేడు సిపిఐ పార్టీ మహిళా సమాఖ్య పట్టణ మహాసభ



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** మహిళా సాధికారత దిశగా మహిళా హక్కులపై పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ మహిళా సమాఖ్య పట్టణ మహాసభ ఆదివారం నిర్వహించనున్నారు.దీనిలో భాగంగా ఈ మహాసభను విజయవంతం చేయలని కోరుతూ 18 వ వార్డు లో మహిళలకు పాంప్లెట్లు అందజేస్తూ ప్రచార నిర్వహించారు.ఈ ప్రచారంలో పోలోజు రమాదేవి, పేనుముక్కల రమాదేవి. జరుప్పుల జయ, రజిత స్వాతి లక్ష్మి జ్యోతి చిత్ర. సరిత స్వప్న అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణపై పాఠశాల విద్యార్థులకు అవగాహన





### స్నేహితుల దినోత్సవం రోజున ప్రతిజ్ఞ చెయ్యాలని కోరిన:తిప్పర్తి శివ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణ పై పర్యావరణ సామాజికవేత్త తిప్పర్తి శివ అవగాహన కల్పించారు.శనివారం ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతొ ప్లాస్టిక్ సంచులను ను,వస్తువులను వినియోగిచకుండా ఉండాలని,ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్ నివారణకు విద్యార్థులు ప్రతిన బూనాలని శివ తెలిపారు.ఆరోగ్య జీవన యాత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు తెలిపారు.ప్లాస్టిక్ వల్ల మనకు కలిగే అనారోగ్య సమస్యపై విద్యార్థి దశ నుండే గుర్తించి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయాలని, వాకింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం కలుగుతుందని,మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగ దోహదపడుతుందని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంపొందించుకునేందుకు,మానసిక ఒత్తిడిని అధిగమిస్తూ క్రీడలు,యోగా,మార్నింగ్ వాకింగ్ దోహదపడతాయని,తద్వారా శారీరక దృఢత్వం కలిగి ఆరోగ్య వంతులుగా ఉండేందుకు,చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలొ వేల్పుల బోసు,బండ్ల వెంకటేశ్వర్లు,చౌదరి,ప్రేమ్,బాపట్ల వెంకటేశ్వర్లు,సత్యనారాయణ రాజు,సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాస్,ఎన్ ఉమా,సురపనేని శాంత కుమారి, ఉమామహేశ్వరి, రామనాథం, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, జివిఆర్ ప్రసాద్, అరుణ, లలిత, కృష్ణ, శకుంతల, పటేల్, రమేష్, భరత్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాపు సీతాలక్ష్మికి పుట్టినరోజు వేడుకలు



### శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు









**కొత్తగూడెం అర్బన్ సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మొక్కల రాజశేఖర్ సీతా లక్ష్మితో కలిసి వారి ఇంటి ప్రాంగణంలో మామిడి మొక్క నాటారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు .